ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 08, జులై 2023 | 16 పేజీలు




## భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్

16లో...



2 లో..

# పరేషన్!

నేటికీ చౌకదుకాణాలకు చేరని నిత్యావసర వస్తువులు

10వ తారీఖు నుండి పంపిణీ మొదలుపెడతామంటున్న అధికారులు

ఎంఎల్ఎస్ పాయింట్‌లలో దశాబ్దాల దోపిడికి తెర

ప్రజాపంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

స్టేజ్ టూ నుండి ఈ పాస్ ద్వారానే చౌకదుకాణాలకు బియ్యం

ససేమిరా అంటున్న ఎంఎల్ఎస్ ఇంచార్జ్, హమాలీస్

హై కోర్టు ఉత్తర్వులను సైతం బేఖాతర్ చేస్తున్న ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీలు

## రేషన్ కోసం కార్డుదారులు ఎదురుచూపులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేటికీ మొదలుకాని ప్రజాపంపిణీ వ్యవస్థతో సుమారు 20లక్షల మంది లబ్దిదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని 23 మండలాలలో 443 చౌకదుకాణాలు ఉండగా 2.93,649 రేషన్‌కార్డులకు గాను సుమారు 9.5లక్షల లబ్ధిదారులు కలిగి ఉండగా ఖమ్మం జిల్లాలో 21 మండలాలలో 748 చౌకదుకాణాలలో 4,12,083 కార్డులు సుమారు 11లక్షల పైబడి లబ్ధిదారులు కలిగి ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో 1వ తారీఖు వచ్చిందంటే సంక్షేమ పథకాలు అమలు మొదలవుతుందని పెన్షన్‌దారులు పెన్షన్ నగదు వస్తుందని, రేషన్ కార్డు దారులు చౌకదుకాణాలకు పోయి బియ్యం తెచ్చుకోవచ్చునని, ఉద్యోగస్తులు జీతాలు వస్తాయని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తూ ఉంటారు. కానీ ఇటీవల కాలంలో సంక్షేమ పథకాలు కానీ, ఉద్యోగాల జీతాలు కానీ సకాలంలో రావడం లేదనేది అతిశయోక్తి కాదు.

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి :



## రాములు కాదు..
# రావణుడు

- విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ భర్త...
- బాలికల వసతి గృహంలో పురుషులకు నో ఎంట్రీ... కానీ వీడికి ఎంట్రీ ఎలా ఉంది...
- రెగ్యులర్ పోస్టు పీఎంహెచ్ బాలుర హాస్టల్‌లో... కానీ డిప్యుటేషన్‌పై బాలికల హాస్టల్ వార్డెన్‌గా
- జిల్లా మొత్తం సొంతగూటికి చేరినా... డిప్యుటేషన్ వదలని వార్డెన్
- భర్త అరాచకాలకు భార్య ప్రోద్బలం
- జీతం ఓ చోట.. పని ఇంకో చోట...
- పదేళ్లుగా డిప్యుటేషన్‌లో ఉన్నా పట్టించుకోని ఏటీడబ్ల్యూవో
- ఈ విషయాలు బయటికి రాకుండా రూ.6 లక్షలు డీల్.?
- ఎక్కడ పనిచేసినా విద్యార్థినులకు ఆమె భర్త వేధింపులు తప్పడం లేదు
- హాస్టల్ పక్కనే అతని ఆశ్రమ పాఠశాల
- విచారణ అధికారుల నివేదికలోనైనా గుట్టురట్టయ్యేనా.?

2 లో..



2లో..

# ఏటీఎంలలో ఘరానా చోరీలు

డిసిసిబి ఏటిఎంలే టార్గెట్‌గా కార్డుతో నగదు డ్రా..

బ్యాంక్ ఖాతాలో ఉండే డ్రా అయ్యేలా టెక్నిక్‌తో చోరీలు

వైరా ఏసీపి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీస్‌లు

**తల్లాడ, జులై 07, ప్రభాతవార్త**

ఏటిఎంలో చోరీలు జరుగుతున్న సంఘటనలు ఇబ్బడి ముబ్బడిగా వెలుగు చూస్తున్న వైరా సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు విస్మయానికి గురిచేస్తున్నాయి. ఖాతాదారుల ఖాతా నుండి నగదు చోరీ అయ్యే విధంగా కేటుగాళ్ళు నేరాలకు పాల్పడిన సంఘటనలకు భిన్నంగా ఏటిఎం నుంచి డ్రా చేసే నగదు బ్యాంక్ ఖాతా నుండి కావడం ట్విస్ట్‌గా మారింది. తల్లాడ మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ ఏటిఎంలో రెండు రోజుల క్రితం జరిగిన

# నగరంలో వాడ వాడ పువ్వాడ

-రూ.12 కోట్లతో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్లు మంజూరు

-రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం

-29, 30వ డివిజన్లలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



2లో..

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని 29 అండ్ 30వ డివిజన్‌లలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్



16లో..

## ఆల్‌టైం రికార్డుగా సింగరేణి నికర లాభాలు

- 2022-23లో లాభాలు రూ.2,222 కోట్లు

- ప్రకటించిన సింగరేణి సీఎండీ శ్రీధర్

# ప"రేషన్" ..!

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో సుమారు 20లక్షల మంది లబ్ధిపొందుతున్న రేషన్ బియ్యం పంపిణీలో ఒక స్పష్టమైన తేదీ కొరవడిందని లబ్ధిదారులు వాపోతున్నారు. సుమారు సంవత్సరన్నర కాలం నుండి బియ్యం పంపిణీ 5వ తారీఖు నుండి మొదలు పెడుతుం డగా ఈ నెల 7వ తారీఖు నుండి మొదలు పెడతామని, అప్పటికి బియ్యం, సరఫరా చౌకదుకాణాలను చేరకపోవడంతో మరలా 10వ తారీఖు నుండి పంపిణీ ప్రారంభిస్తామని పంపిణీ ప్రకటించింది. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది ప్రజాపంపిణీ ద్వారా ఇచ్చే బియ్యంపై ఆధారపడి జీవిస్తుంటే ఇంతటి బృహత్తరమైన పథకాన్ని అమలు చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ప్రజాపంపిణీ వ్యవస్థ పరేషన్‌లో పడిందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రజా పంపిణీ వ్యవస్థలో దశాబ్దాలుగా నెలకొని ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్న తరుణంలో ప్రజాపంపిణీ ఆలస్యం అవుతున్న మాట వాస్తవమేనని అధికారులు చెప్తున్నారు.

**-దశాబ్దాల దోపిడికి తెర**

కొన్ని దశాబ్దాల కాలంగా స్టేజ్ 1 (ఎఫ్‌సీఐ) నుండి స్టేజ్ 2 (ఎంఎల్ఎస్) పాయింట్లకు లారీల ద్వారా బియ్యం సరఫరా చేయబడుతుంది. స్టేజ్ 2 నుండి చౌకదుకాణాలకు కేటాయింపుల ప్రకారం బస్తాలు తూకం వేసి పంపడం జరుగుతుంది. కానీ స్టేజ్ 2 (ఎంఎల్ఎస్) నుండి చౌక దుకాణాలకు వచ్చే బియ్యంలో బస్తాకు రెండు నుండి మూడు కేజీల చొప్పున తూకంలో తరుగు వస్తుందని ఆర్థికంగా నష్టపోతున్నామని, అధికారుల తనిఖీ సమయంలో బియ్యం తక్కువ నిల్వలు ఉండడంతో కేసులు నమోదు అవుతున్నాయని అధికారులకు విన్నవించుకుంటూనే ఉన్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని హై కోర్టు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఇట్టి ఉత్తర్వులను అమలు చేసే దిశలో పౌరసరఫరాల శాఖల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3 సంవత్సరాల క్రితమే చౌకదుకాణాలకు కేటాయించిన బియ్యం ఏకమొత్తంలో తూకం వేయుటకు అవసరం అగు 5 టన్నుల (50క్వింటాల) కాటాలను లక్షల రూపాయలతో కొనుగోలు చేసి ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్‌కు సరఫరా చేసింది. వీటి ద్వారా బియ్యం చౌకదుకాణాలకు సరఫరా చేయాలని, అధికారులు ఎంత ప్రయత్నించినా క్షేత్రస్థాయిలో ఉన్న హమాలీలు సహకరించకపోవడంతో దాదాపుగా లక్షల రూపాయలతో కొన్న కాటాను నిరుపయోగంగా మిగిలిపోయాయి. చౌకదుకాణాలకు సరఫరా చేసే బియ్యంలో తరుగులు రావడం వలన ఈ పాస్‌మిషన్‌ల ద్వారా పంపిణీ కష్టతరంగా మారిందని, చౌకదుకాణ డీలర్లకు కూడా ఎంఎల్ఎస్ పాయింట్ నుండి ఈ పాస్ మిషన్‌ల ద్వారానే బియ్యం సరఫరా చేయాలని ఇటీవల కాలంలో జరిగిన డీలర్ల యూనియన్ సంఘాలు సివిల్‌సప్లై అధికారులకు, పౌర సరఫరాల మంత్రికి విన్నవించుకోవడం జరిగింది. దశాబ్దాల కాలంగా జరుగుతున్న దోపిడిని గుర్తించిన పౌర సరఫరాల అధికారులు, మంత్రి తక్షణమే ఎంఎల్ఎస్ పాయింట్ నుండి డీలర్ల వేలిముద్ర తీసుకుని ఈ పాస్ మిషన్‌ల ద్వారా బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ నిర్ణయంతో డీలర్లకు దశాబ్దాల కాలంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన తరుగు నుండి విముక్తి కలిగినట్లు భావిస్తున్నారు.

**-ససేమిరా అంటున్న ఎంఎల్ఎస్ ఇంచార్జ్, హమాలీస్**

రాష్ట్ర వ్యాప్తంగా చౌకదుకాణ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన తూకాల్లో అవకతవకలు పై స్పందించిన ప్రభుత్వం తక్షణమే సమస్యకు పరిష్కార మార్గం చూపుతూ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆచరణలో సాధ్యఅసాధ్యాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. చౌక దుకాణ డీలర్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చి ఈ పాస్ మిషన్‌లో వేలిముద్ర వేసి మిషన్ ద్వారా అనుసంధానం అయిన కాటాపై సరైన తూకంతో బియ్యం తీసుకుని వెళ్ళాలని అధికారుల నుండి ఆదేశాలు జారీ చేశారు. కానీ వాస్తవ పరిస్థితి మరోక విధంగా ఉందని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్తే తంబ్ వేయించుకుని పాత పద్దతిలోనే ఎటువంటి ఖాతా పెట్టకుండా ప్రతి బస్తా 50 కేజీల చొప్పున లెక్కగడుతూ పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరికొన్ని చోట్ల ఈ పాస్ మిషన్‌కు అనుసంధానం అయిన కాటాపై బియ్యం బస్తాలు వేసి అందులో నుండి బియ్యం ఖాళీ బస్తా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 580 గ్రాముల తూకాన్ని తొలగించకుండా నేరుగా ఒక ఖాళీ సంచితో కలిపి 50 కేజీలుగా సరఫరా చేస్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ఎంఎల్ఎస్ పాయింట్‌లలో పనిచేసే హమాలీలు ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌లను కంట్రోల్ చేస్తారంటే అతిశయోక్తి కాదు. ఎటువంటి ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ అయినా అక్కడ పనిచేసే హమాలీస్ చెప్పినట్లు వినాల్సిందేనని, లేదంటే సరైన సమయంలో బియ్యం సరఫరా పూర్తి కాదని అనేక ఇబ్బందులకు గురి చేస్తారని ఆరోపణలు ఉన్నవి. ఇందులో భాగంగానే చౌకదుకాణ డీలర్లు ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్ళి ఈ పాస్ మిషన్‌ల ద్వారానే బియ్యం సరఫరా చేయమని కోరగా అక్కడి హమాలీలు ఎదురుదాడికి దిగుతూ ఎట్టి పరిస్థితులలో తూకం వేసి లోడింగ్ చేసేదే లేదని ఇష్టమైతే తీసుకెళ్లండి .. లేకపోతే పొండి అని బెదిరిస్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు నామమాత్రంగా జరిగిన సరఫరాలో అత్యధిక భాగం నేరుగా ఎటువంటి కాటా వేయ కుండా సరఫరా చేసిందేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సివిల్‌సప్లై అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ క్షేత్రస్థాయిలో ఎంఎల్ఎస్ పాయింట్‌లకు వెళ్ళి ఏం జరుగుతుందని కానీ, బియ్యం సరఫరాలో జరుగుతున్న ఆలస్యానికి కారణాలు కానీ పరిశీలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు.

**స్టేజ్ 2 వద్ద జరుగుతున్న అవకత వకలపైన భద్రాద్రికొత్తగూడెం జిల్లా పౌరసర ఫరాల అధికారి మల్లికార్జునబాబును ప్రభాతవార్త ప్రతినిధి వివరణ**



హై కోర్టు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా సంవత్సరాల తరబడి చౌకదుకాణ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడంలో ఈ మాసం నుండి శ్రీకారం చుట్టిందని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఎంఎల్ఎస్ పాయింట్ నుండి చౌకదుకాణాలను సరఫరా చేసే బియ్యంలో బస్తాకు 2 నుండి 3 కేజీల బియ్యం తగ్గుతున్నాయని ఇంత భారీ నష్టాన్ని భరించలేకపోతున్నామని వాపోతూనే ఉన్నారు. ఇట్టి అవకతవకలకు చెక్ పెడుతూ ఈ నెల ప్రారంభం నుండి ఎంఎల్ఎస్ పాయింట్ వద్దనే ఈ పాస్ మిషన్‌ల ద్వారా డీలర్ వేలిముద్ర వేసి ఈ -పాస్ మిషన్‌కు అనుసంధానం చేసిన 5 టన్నుల కాటాపై తూకం వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి నిబంధనలను ఏ ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌లు దిక్కరించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి డీలర్ స్వయంగా ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్ళి ఈ పాస్ మిషన్ నందు వేలిముద్ర వేసి నిత్యావసర వస్తువులు తీసుకోవాలని సూచించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం చౌకదుకాణంలో ఏ విధంగా ఈ పాస్ మిషన్‌లను ఉపయోగిస్తున్నారో అదేవిధంగా ఎంఎల్ఎస్ పాయింట్ లెవెల్‌లో చౌకదుకాణాలకు కూడా ఆచరణ జరిగేటట్లు క్షేత్రస్థాయిలో అధికారులను పర్యవేక్షించమని ఆదేశించినట్లు తెలియజేశారు. ఏ ఒక్క డీలర్‌కు ఇట్టి విషయంలో ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# ఏటీఎంలో ఘరానా చోరీలు

(మొదటి పేజీ తరువాయి..)

చోరీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన బ్యాంక్ మేనేజర్ రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైరా ఏసిపి రెహమాన్, సీఐ సురేష్‌తో కలిసి కేసు విచారణను చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. తల్లాడ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా కూతవేటు దూరంలో డిసిసిబి బ్యాంక్ శాఖతో పాటు ఏటీఏం కేంద్రం ఉంది. సుమారు మూడు రోజుల క్రితం రాత్రి ఏటీఎం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు వారి వద్ద ఉన్న ఏటిఎం కార్డుతో నగదును డ్రా చేశారు. వేరు వేరు కార్డులను ఉపయోగిస్తూ సుమారు 11 సార్లు ఇలా డ్రా చేసిన నిందితుడు సుమారు మూడు లక్షల రూపాలయకు పైగా డ్రా చేసినట్లు బ్యాంకర్ల ఫిర్యాదు. కాగా నిందితుడు డ్రా చేసిన ప్రతిసారి సదరు ఏటిఎం ఖాతాదారుని ఖాతా నుండి కాకుండా డిసిసిబి బ్యాంక్ ఖాతా నుండి నగదు డ్రా అయినట్లు ఈ చోరీ సంఘటనలో అధికారులు గుర్తించారు. నిందితుడు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలివితో యంత్రాలను నిలుపుదల చేయటం, నగదు మిషన్ నుండి బయటకు వచ్చే సమయంలో ఇంటర్నెట్ కనెక్టివిటీని స్తంభింపజేయం ఏటిఎం కార్డు ద్వారా నగదును తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ ఖాతాకు సంబంధించిన వివరాలు ఏవి నమోదు కాకుండా టెక్నిక్‌ను నిందితుడు ఉపయోగించడం ఈ కేసులో ట్విస్ట్‌గా మారింది. నగదు డ్రా చేసిన ప్రతిసారి బ్యాంక్ ఖాతాకు ఏటిఎం నుండి ఓటిపిలు రావడం జరిగినట్లు గుర్తించిన బ్యాంక్ అధికారులు తెల్లవారి బ్యాంక్‌కు వచ్చి చోరీ అయిన అంశంపై లోతుగా సమీక్షించి పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. నేరానికి పాల్పడ్డ నిందితులు వైరా సబ్ డివిజన్ పరిధిలోని వైరా, తల్లాడ, ఏన్కూరు, వియం. బంజర్ ఇతర పలు ప్రాంతాల్లోని డిసిసిబి బ్యాంకుల ఏటిఎంలలో ఈ విధమైన చోరికి పాల్పడినట్లు తెలిసింది. అయితే ఏ మేరకు బ్యాంక్ ఖాతా నుండి నగదు చోరీ అయ్యాయో ఇప్పటివరకు పూర్తి స్థాయిలో సంబంధిత శాఖల అధికారులు పోలీస్‌లకు పూర్తి సమాచారాన్ని అందించినట్లు తెలిసింది. ఆలస్యంగా వెలుగు చూసి ఈ సంఘటనతో ఎలర్ట్ అయిన పోలీస్‌లు క్లూస్ టీం, సైబర్ టెక్నికల్ టీంలతో విచారణను వేగవంతం చేశారు. తల్లాడ పోలీస్‌స్టేషన్లో శుక్రవారం ఏసిపి రెహమాన్, వైరా సిఐ సురేష్, వైరా ఎస్సై మేడా ప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్‌లు బ్యాంక్ అధికారులతో, బ్యాంక్ మేనేజర్, సిబ్బందితో సమావేశమై వివరాలు సేకరించారు.

# రాహుల్ గాంధీకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

**కాటారం, జులై 7, ప్రభాతవార్త**

నరేంద్ర మోదీ రాహుల్ గాంధీపై అవలంబిస్తున్న అప్రజాస్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మను కాటారం కూడలిలో దగ్ధం చేశారు ఇట్టి నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావిభారత ప్రధాని రాహుల్ గాంధీపై మోదీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి గుజరాత్ కోర్టు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చిదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తాటకు చప్పుళ్లకు భయపడరని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, జాడి మహేశ్వరి-రమేష్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నగరంలో వాడ వాడ పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి..)

పార్క్‌లోకి వెళ్లి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. పార్క్‌లో ఉన్న చెస్ బోర్డ్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి వాకర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్‌లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న త్రాగునీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయని, ఆయా గృహంలోని మహిళా చెప్పడంతో మంత్రి పువ్వాడ సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్ విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, వృద్ధుల పెన్షన్లు, డ్రైయిన్లు తదితర సమస్యలపై ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట సీసీ రోడ్స్, సైడు కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదా అని ప్రజలను ఆరా తీశారు. ప్రతి నెల ఆసరా పెన్షన్ అందుతున్నాయని ప్రజలు బదులిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సుడా నిధులతో



30వ డివిజన్‌లో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం నగరం నేడు అద్భుతంగా ప్రజలకు అవసరమయ్యే అన్ని వసతులు కల్పించాలని, ప్రతి గల్లిలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్లు వేశామని అన్నారు. ఇప్పటికే పర్యటించిన డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇరుకు రోడ్లను గుర్తించామని, ప్రజల అభ్యర్థన మేరకు సుడా ఫండ్స్ ద్వారా రూ.12 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఆయా నిధులతో డివిజన్లలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్స్ నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50 కోట్లతో ప్రతి డివిజన్‌లలో దాదాపు మూడు కిలోమీటర్ల మేర సైడ్ డ్రెయిన్‌లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ పుణ్యమా అని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీరు ప్రతిరోజు వస్తున్నాయని ఒక మహిళా చెప్పడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేకు ప్రకాష్ నగర్ గోళ్ళపాడు ఛానల్‌పై మరో పార్క్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమల వ్యాప్తి, రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ఇంట్లో పాత కూలర్లు, ప్లాస్టిక్ వస్తువు, కుండీలు, తదితర పనిచేయని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాల్వలు, నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ పంపిణీ చేశామని, ప్రజలు కూడా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్‌లు యర్ర గోపి, ధనాల శ్రీకాంత్, దోన్వాన్ సరస్వతి రవినాయక్, ముక్కాల కమల, గజ్జెల లక్ష్మీ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డిఈలు నవ్య జ్యోతి, స్వరూప రాణి, తహసీల్దార్ శైలజ, నాయకులు పత్తిపాక రమేష్, మెంతులు శ్రీశైలం, యర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, ఈశ్వర, మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో జోరుగా కోడి పందాలు

- ఆంధ్రాను తలపిస్తున్న పెనుబల్లి పందాలు -అనుమతులు ఉన్నాయంటూ మభ్యపెడుతునక్న పందెం రాయుళ్లు





*పెనుబల్లి రూరల్, జూలై 7, ప్రభాతవార్త:*
పెనుబల్లి మండలంలోని గంగదేవిపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం వందలాది మంది పందెం రాయుళ్లు కోడి పందాలు నిర్వహించారు. అనుమతి ఉందంటూ ఒక రోజు ముందే మండలంలోని అన్ని గ్రామాలకు సమాచారం వెళ్లడంతో గంగదేవి పాడు గ్రామంలో జరిగిన కోడి పందాలు జాతరను తలపించాయి. మండలంలోని యువత, పందెం రాయుళ్లు మద్యం మత్తులో పందాలపై అవగాహన లేక చాలా మంది డబ్బులు పోగొట్టుకుంటున్నారు. వారానికి ఒక సారి మండలంలో ఎక్కడో ఒక చోట ఈ పందాలు నిర్వహించడం నిర్వహిస్తున్నారని సమాచారం. పెనుబల్లికి చెందిన ఓ పందెం రాయుడు నిర్వహకులలో ఒకరు గ్రామంలోని యువతను మాయ మాటలు చెబుతూ గత ఐదు ఆరు నెలలుగా ఆకర్షింపజేస్తున్నాడు. ఇదంతా మండల కేంద్రానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలోనే కొనసాగుతుండటంతో యువత తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ ఎక్కడ నాశనమవుతుందోనని భయాందోళనకు గురువుతున్నారు. పందెం జరిగే ప్రదేశంలో మద్యం కూడా ఏరులై పారుతుంది. జనవరి నుండి మండలంలోని ఏదో ఒక గ్రామంలో పందెం రాయుళ్ల పర్మిషన్ ఉన్నట్లు సమచారంతో పందాలు ఆడుకోవచ్చని ప్రజలను నమ్మించి కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇదిలాగే కొనసాగితే మండల వ్యాప్తంగా యువత మద్యానికి అలవాటు పడుతూ, కోడి పందాలే భవిష్యత్‌గా తమ బంగారు భవిష్యత్ పాడుచేసుకుంటున్నారు. ఇదిలాగే కొనసాగితే యువత భవిష్యత్ దెబ్బతింటుందని మండల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కోడి పందాలు మరే ఇతర జూదాలు మండలంలో జరగకుండా సంబంధిత అధికారుల చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, యువత తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కొత్తగూడెం ఏరియా బొగ్గు టార్గెట్ లక్ష్యం 154 లక్షల టన్నులు

*ఓబీ లక్ష్యం 10. 26 లక్షల క్యూబిక్ మీటర్లు*
*రోజుకు జేవీఆర్ ఓసీ నుండి 40 వేల టన్నుల బొగ్గు రవాణా*





*సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త:*
కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఓపెన్ కాస్టుల ద్వారా 2023 - 24 సంవత్సరానికి బొగ్గు టార్గెట్ 154.05 లక్షల టన్నులు లక్ష్యం కాగా, ఓవర్ బడ్జెట్ ఓబీ 10 లక్షల 26 వేల లక్షల క్యూబిక్ మీటర్లుగా సంస్థ టార్గెట్ నిర్ణయించిందని కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా సత్తుపల్లికి వచ్చిన ఆయన శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రభాత వార్తతో మాట్లాడుతూ ఈ ఏడాది సంస్థ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి వెలికి తీత వివరాలను వెల్లడించారు. 2023 ఏప్రిల్ నుండి మార్చి 2024 వరకు సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఓపెన్ కాస్టు గనిని మరియు భూ గర్భలో 154. 05 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, ఓవర్ బడ్జెట్ ఓబీ ఏరియా పరిధిలోని ఆయా గనులలో నుండి 10. 26 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీయడమే లక్ష్యంగా సంస్థ నిర్ధేశించిందని ఆయన చెప్పారు. బొగ్గు సంస్థ ఇచ్చిన టార్గెట్‌లలో 3 నెలల వ్యవధిలో (ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్) 32 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి తీయాల్సి ఉండగా, దానికి 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి ఇచ్చిన టార్గెట్ కన్నా 5 లక్షల టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా షాలెం రాజు తెలిపారు. ఏరియా పరిధిలోని 237 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 3 నెలల వ్యవధిలో 201 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీయడం జరిగిందని జీఎం షాలెం రాజు చెప్పారు. ఓబి వెలికి తీయడంలో వర్షాభావ ప్రభావం మూలంగా అనుకున్న లక్ష్యం సాధించలేక పోయామని అన్నారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఓపెన్ కాస్టు గనులు, భూగర్బ గనులలో ఉత్పత్తి అయ్యే బొగ్గు ప్రతి రోజు రైలు ద్వారా వివిధ రాష్ట్రాలోని పవర్ ప్లాంట్‌లకు, పరిశ్రమలకు 36 వేల టన్నులు మరియు రోడ్డు మార్గం ద్వారా 9 వేల టన్నుల బొగ్గు మొత్తం రోజుకు 45 వేల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరుగుతుందని జీఎం షాలెం రాజు తెలిపారు. సత్తుపల్లి జలగం వెంగలరావు ఓపెన్ కాస్టు నుంచే ప్రతి రోజు రైలు ద్వారా 40 వేల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరుగుతుందని అన్నారు. జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో సంస్థ నిర్ధేశించిన బొగ్గు టార్గెట్ లక్ష్యాలను సాధిచండంలో ఉద్యోగులు, కార్మికులు మరియు కింది స్ధాయి ఇబ్బంది ఐక్యమత్యంతో ఒకే కుటుంబంగా ఉంటూ లక్ష్యాలను సాధిస్తున్నందుకు గాను వారందరికీ ఈ సందర్భంగా జీఎం షాలెం రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవీ మాతకు వడిబియ్యం



*దమ్మపేటరూరల్,జులై 7 ప్రభాతవార్త :*
ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్దలతో చీర సారె లతోపాటుగా ఆంధ్రా సంస్కృతిగా చెప్పబడే వడిబియ్యాన్ని స్థానిక అయ్యప్ప దేవాలయంలో వేంచేసి యున్న ఆర్యవైశ్య ఆడపడుచు వాసవీమాతకు భక్తులు శుక్రవారం సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి రామభద్రం ఆధ్వర్యంలో దుర్గామాతకు, వాసవీ అమ్మవారికి మహిళలు పసుపు, కుంకుమ, చీర, ఎర్రని గాజులు, పండ్లు, మిఠాయిలు వడి బియ్యం సమర్పించారు. ఆలయ అర్చకులు కాశీ అయ్యగారిచేత ప్రత్యేక పూజలు, అభిషేకాలు మంత్రపుష్పం వేధమంత్రోశ్చరణతో పూజలు గావించారు. మహిళలు ఉపవాసంతో దేవతామూర్తుల వలె అలంకరించుకొని అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన గావించారు. కార్యక్రమంలో గంగిశెట్టి సత్య వెంకటేశ్వరరావు దంపతులు, సబ్బిశెట్టి సాయికుమార్, దారా మల్లికార్జునరావు, పసుమర్తి మురళి, నాగేంద్రరావు, బవిరిశెట్టి రాంబాబు, దారా రాణి, దారా జ్యోతి, పసుమర్తి రాధిక, లక్ష్మి, స్వాతి, పసుమర్తి రాధిక, దారా భానుమతి, భీమవరపు లక్ష్మి, అత్యం మణి, దారా హారిక తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషన్ భాస్కర్ మృతి



*కామేపల్లి, జూలై 7, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన కామేపల్లి గ్రామానికి చెందిన భూక్యా భాస్కర్ (35) శుక్రవారం రాత్రి మృతి చెందారు. భాస్కర్ తన ఇంట్లో ఫ్యాన్ మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో ప్రైవేట్‌గా ఎలక్ట్రిషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఒక కూతురితోపాటు మరో కూతురు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ రోజే జన్మించింది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న భాస్కర్ మృతితో ఆ కుటుంబం వీధిన పడినట్లు అయిందని గ్రామ స్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. భాస్కర్ మృతి పట్ల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామస్తులు తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.



# నేరాలు-దారుణాలు

## వైరా డిసిసిబి బ్యాంక్ ఏటిఎంలో రూ.4.16లక్షలు నగదు చోరీ

### ఏటిఎం కార్డ్‌లతో చోరీ చేసిన గుర్తుతెలియని దొంగలు



*వైరా,జులై07,ప్రభాతవార్త:*
వైరాలో జులై1వ తేదీన సాంకేతిక పరిజ్ఞానంతో 17 ఏటిఎం కార్డ్‌లతో రూ. 4.16లక్షలు అంతర్‌రాష్ట్ర దొంగలు 30 సార్లు నగదు చోరీకి పాల్పడ్డారు. అంతర్ రాష్ట్రానికి చెందిన 8మంది యువకులు ఒక ముఠాగా ఏర్పడి ఏటిఎంలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నగదు చోరీకి పాల్పడ్డారు. బ్యాంకు సిబ్బంది ఏటిఎంలలో నగదు పెట్టే సమయంలో నగదు కౌంటింగ్ తేడా రావడంతో అనుమానం వచ్చిన బ్యాంకు మేనేజర్ సిసి పుటేజీలను తనిఖీ చేశారు. దీంతో 1వ తేదీన ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఏకథాటిగా ఏటిఎం కార్డుల ద్వారా నగదు డ్రా చేసిన సిసి పుటేజీ బయటపడింది. దీంతో నగదు లెక్కించగా వైరా ఏటిఎంలో రూ. 4.16లక్షలు నగదు మాయమయ్యాయి. దీంతో బ్యాంకు సిబ్బంది లావాదేవీలను పరిశీలించి వైరా పోలీస్‌స్టేషన్‌లో మేనేజర్ ఫిర్యాదు చేశారు. దీంతో వైరా ఎస్సై మేడా ప్రసాద్ బ్యాంకు ఏటిఎంలను పరిశీలించి సిసి పుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. సిసి పుటేజీల ఆధారంగా కేసు నమోదు చేశారు.

## తహశీల్దార్‌కు తప్పిన పెను ప్రమాదం

*వైరా,జులై07,ప్రభాతవార్త:*



వైరా తహశీల్దార్ జగదీశ్‌ప్రసాద్ మధిర మండలలంలో 58 జీవో అప్లికేషన్‌ల వెరిఫికేషన్‌కు వెళ్లి వస్తుండగా మధిర మండలం సిరిపురం వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి అదుపుతపినప కారు పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో వైరా తహశీల్దార్ జగదీశ్‌ప్రసాద్‌కు, కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కారు పల్టీకొట్టిన విషయం గమనించి స్థానికులు వెంటనే అక్కడికి వెళ్లి కారులో ఉన్న తహశీల్దార్ జగదీశ్‌ప్రసాద్‌ను, డ్రైవర్‌ను కారు నుంచి బయటికి తీశారు. విషయం తెలుసుకున్న వైరా ఆర్‌ఐ మెచ్చా వెంకటేశ్వరరావు, ఇతర సిబ్బంది అక్కడికి హుటాహుటిన తరలివెళ్లారు. తహశీల్దార్ జగదీశ్‌ప్రసాద్‌కు పెనుప్రమాదం తప్పడంతో ఉద్యోగులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## టెక్నికల్ పద్ధతి ద్వారా ఏటిఎంలో నగదు చోరి వారం రోజులకు గుర్తించిన సిబ్బంది రూ. లక్షా పదివేలు మాయం

*పెనుబల్లి, జులై 07, ప్రభాతవార్త*
మండలంలోని వియం. బంజర్ సెంటర్ నందు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వియం. బంజర్ శాఖలో నిర్వహించే ఏటిఎం కేంద్రం నుంచి దొంగలు నగదు చోరి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. వీయం. బంజర్ నాలుగు రోడ్ల కూడలిలోని సత్తుపల్లి రోడ్‌లో జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, వియం. బంజర్ శాఖ ఉంది. ఆ శాఖకు అనుబంధంగా ఏటిఎం సెంటర్‌ను ఏర్పాటు చేశారు. జూన్ 30వ తేది రాత్రి గం. 7.30ల నుండి గం.10.20 నిమిషాల సమయం మధ్య ఏటిఎం సెంటర్లోకి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఏటిఎం మిషన్ నుంచి టెక్నికల్ పద్ధతి ఉపయోగించి 11 సార్లు ఏటిఎం నుండి రూ. 1,10,000లు డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. శుక్రవారం ఏటిఎం మెషిన్‌లో నగదు తనిఖీ చేయగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు టెక్నికల్ పద్ధతి ద్వారా ఏటిఎం నుండి నగదు డ్రా చేసినట్లు నిర్ధారించుకుని శుక్రవారం వియం. బంజర్ పోలీస్‌లకు ఫిర్యాదు




# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## -కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీయం మద్దతు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీయం పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె



శిభిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పూర్తి మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్‌లను సహకార కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వేతనాలు ఇవ్వాలని మినిమం బేసిక్‌ను రూ.19వేల వేతనంగా చెల్లించాలని, జీవో నెంబర్ 15ను సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విదానాన్ని రద్దు చేయాలని, ప్రమాదాలు జరిగిన మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య, కార్మికులు కాక కన్నప్ప, రాజు, తోకల నగేష్, కల్లూరి వెంకటేష్, కుంజా నర్సింహారావు, అపకా జంపన్న, ఇర్ప రామకృష్ణ, కొర్సా భవాని, కల్లూరి సునీత, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్లగూడెం గ్రామంలో గిరిఆరోగ్య వైద్యశాలను నిర్మించాలి -ఏఎస్‌పీ డిమాండ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలను కలుపుకుంటూ ఆర్లగూడెం గ్రామంలో మినీ ఆరోగ్యవైద్యశాలను నిర్మించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్లగూడెం గ్రామంలో ఆ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలకు సకాలంలో వైద్యసేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్య సమస్యలు వస్తే దుమ్ముగూడెం పీహెచ్‌సీకి పరుగులు పెట్టాల్సి వస్తుందని, ఏజెన్సీ గ్రామాలకు దుమ్ముగూడెం పీహెచ్‌సీ దూరంగా ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో రాత్రి సమయంలో వైద్యచికిత్సలు చేయించుకోవడానికి వాహనాలు లేక దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆర్లగూడెంలో మినీ వైద్యశాల నిర్మిస్తే ఏజెన్సీ గ్రామాలకు వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సా రామకృష్ణ, వర్సా రమేష్, కుంజా రాము, వర్సా నాగేశ్వరరావు, వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో దోమలమందు పిచికారి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో దోమల నివారణకు దోమల మందును శుక్రవారం పిచికారి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిని డా.స్పందన దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ .. దోమల మందు నివారణ కోసం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దోమల మందును ప్రతి ఇంట్లో పిచికారి చేయించుకోవాలని, దోమల తెరలను కట్టుకోవాలని, దోమల వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశ్రుభంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న చోట కెమిఫాస్ మందులు చల్లాలని, నీటి గుంటల్లో ఆయిల్స్‌బాల్స్ వేయాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మలేరియా సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఈ సందర్భంగా మలేరియా సిబ్బందికి దోమల వ్యాప్తి చెందకుండా, దోమల వ్యాప్తి నివారణకు తగు సూచనలు, సలహాలు అందించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.బాలాజీనాయక్, డా.పుల్లారెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ చలపతి, ఆశావర్కర్‌లు ఉమారాణి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## అన్ని పాఠశాలల్లో సీఆర్టీ టీచర్‌లతో సర్దుబాటు చేశాం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడానికి అన్ని పాఠశాలల్లో సీఆర్టీ టీచర్లతో సర్దుబాటు చేయడం జరిగిందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) ఇంచార్జ్ డీడీ ట్రైబల్‌వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం పీఎంఆర్‌సీ భవనంలో సమావేశ మందిరంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన సీఆర్‌టీలను సీనియార్టీ ప్రాతిపదికన ఒకే పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు పనిచేసిన వారిని తప్పనిసరిగా కౌన్సిలింగ్ ద్వారా వేరే పాఠశాలకు మార్చడం జరిగిందని అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని 50 గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, కన్వర్టెడ్ పాఠశాలలకు సీఆర్‌టీలకు నియమించడం జరిగిందని, సబ్జెక్టుల వారీగా బాలికల పాఠశాలలకు మహిళా టీచర్‌లను బాలుర పాఠశాలలకు, పురుషులను కౌన్సిలింగ్ ద్వారా నియమించడం జరిగిందని, ఇందులో బయోసైన్స్ 28 మంది, సాంఘిక శాస్త్రంలో 35 మంది, తెలుగు సబ్జెక్టులో 11 మంది, హిందీ సబ్జెక్టుకు ఒకరు, ఫిజికల్ సైన్స్‌లో 33 మందిని కౌన్సిలింగ్ ద్వారా ఆయా పాఠశాలలకు నియమించామని ఈ యొక్క కౌన్సిలింగ్ ఏటీడీవోలు, సీఆర్‌టీ యూనియన్ సభ్యుల సమక్షంలో ఎటువంటి వివాదాలకు, పొరపాటులకు తావు లేకుండా పారదర్శకంగా కౌన్సిలింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఇల్లందు ఏటిడివో రూపాదేవి, దమ్మపేట ఏటిడివో చంద్రమోహన్, జీసీడీవో అలివేలు మంగతాయారు,కార్యాలయం సిబ్బంది నారాయణ, రంగయ్య, సురేష్, అఖిల్, ఈశ్వర్, సీఆర్‌టీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి -వ్యకాస

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె రెండో రోజు సారపాక మెయిన్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలకు మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు కార్మికుల పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు వెట్టి చాకిరి చేపిస్తున్నారని, కనీసం రూ.26వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీను, పంచాయతీ కార్మికులు యాకోబు, చారి, సతీష్, రోశయ్య, వెంకటమ్మ, రాధ, ధమంతి, సునీత, పద్మ, స్వరూప, రాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి ఎమ్మెస్ కే వాష్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండలంలోని తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీలో నూతనంగా ఐటిసిఎంఎస్‌కే వాషినిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అంగన్వాడీ నిర్మానానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మాట్లాడుతూ.. ఐటిసి ఎమ్మెస్‌కే వాషినిస్టిట్యూట్ వారు మాకు నూతన అంగన్వాడీని నిర్మించడానికి భూమి పూజ కార్యక్రమం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అదేవిదంగా ఐటిసి ఎమ్మెస్‌కే కార్యక్రమం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. అదేవిదంగా ఐటిసి ఎమ్మెస్‌కే వాష్ ఇన్స్టిట్యూట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లక్ష్మీపురం సర్పంచ్ మాట్లాడుతూ.. నతూన అంగన్వాడీ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, టీటిసి ఎమ్మెస్‌కే వారికి మేము ఎల్లవేళలా మా గ్రామ ప్రజల రుణపడి ఉంటామని తెలియజేశారు. ఐటిసి హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్ చీఫ్ మేనేజర్ చంగల్‌రావు మాట్లాడుతూ.. ఐటిసిసి ఎస్‌ఆర్ యాక్టివిటీలో భాగంగా ఎమ్మెస్ కే వాష్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నూతనంగా అంగన్వాడీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ళగొమ్మూరు సర్పంచ్ కొయ్యల పుల్లారావు, ఉపసర్పంచ్ ముత్యాల పార్వతి, వార్డుమెంబర్ ధనలక్ష్మి, కార్యదర్శి మురళి, పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరరావు, సీడీపీవో సలోని, అంగన్‌వాడీ టీచర్స్ కృష్ణవేణి, అనసూర్య, బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ ప్రసాద్, చల్లకోటి పూర్ణ, పీఏసీఎస్ బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్ కేశగాని శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీపురం సర్పంచ్ సోంపాక నాగమణి, వార్డు మెంబర్‌లు చింత వెంకట్రామిరెడ్డి, బందెల వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు చింత పున్నారెడ్డి, చింత ముసలారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సిరిసేని అమ్మిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్స్ భూలక్ష్మి, పాయం ఎంకాయమ్మ, కార్యదర్శి కిరణ్, ఐటీసీ ఛీఫ్ మేనేజర్ చంగల్‌రావు, ఎమ్మెస్కే ప్రాజెక్టు మేనేజర్ జయప్రకాష్, ఎమ్మెస్కే ప్రాజెక్టు ఆఫీసర్ సుచిత్ర, వాస్ ఇన్సిట్యూట్ పీవో విజయ్, ఇంజనీర్ సుబ్బయ్య, హైజిన్ ఎద్యుకేటర్స్ వెంకటేష్, అపర్ణ, సందీప్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 2023 -2024 డిగ్రీ ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోండి

*భద్రాచలం ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోగలరని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, కోఆర్డినేటర్ వీ.కామేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. చివరి తేదీ జూలై 31 వరకు ఉందని తెలియజేశారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, వృత్తి విద్యా అర్హత కలిగిన శక్తి గల అభ్యర్దులు ఆన్లైన్ వెబ్ సైట్‌లో ఆన్లైన్ చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు భద్రాలచం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యయనం కేంద్రంని సంప్రదించాలని తెలియజేశారు. 6301775925, 9441317476, 7382929639 నెంబర్లకు సంద్రించాలని తెలియజేశారు.

# సమ్మె చేస్తుంది వేతనాల కోసం కాదు

**బోనకల్ ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జూలై 6వ తేదీ నుండి జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కేవలం వేతనాల పెంపు కోసమే కాదని, ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు కోసమని ఏఐటియూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలో రెండో రోజు సమ్మెలో పాల్గొంటున్నా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ అనే పదాన్ని తొలగించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. క్యాడర్లే వారిగా 16 వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు, ఎవరైనా గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షలు నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మికులను సహాయ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్‌గా నియమాంకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఒక్క రోజు సమ్మెతోనే ప్రభుత్వం భయపడుతుందని అందువల్లనే తాత్కాలిక ప్రాతిపదికన మల్టీపర్పస్ వర్కర్స్‌ని ఎంపిక చేసుకోవాలని చూస్తుందన్నారు. సమ్మెను విచ్చిన్నం చేయటానికి ప్రభుత్వం ప్రత్యామ్నయ



మార్గాలు అన్వేషించకుండా వీలైనంత తొందరలో కార్మిక నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమించేలా చేయాలన్నారు. ప్రజలు, అధికారులు, గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ ఖమ్మం జిల్లా నాయకులు రావుల శ్రీనివాస్, సాధనపల్లి అమర్నాధ్, తోటపల్లి నరసింహారావు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# మోడీ తెలంగాణలో అడుగుపెట్టడం సిగ్గుచేటు

**బోనకల్ ప్రభాతవార్త:**

ఎనిమిదేండ్ల కాలంలో ఏ ఒక్క విభజన హామీలను అమలు చేయకుండా ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టడం సిగ్గుచేటని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి విమర్శించారు. విభజన హామీలను నెరవేర్చాలని ప్రధాని నరేంద్ర మోడీ రాకను నిరసిస్తూ నిరసన తెలియజేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును హనుమకొండలో అరెస్ట్ చేయడంలపై సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వైరా-మధిర ప్రధాన రహదారిపై కలకోట రాస్తారోకోను చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, మండల కార్యేదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం




వహిస్తూ బీజేపీ తెలంగాణ ప్రజలను ద్రోహం చేస్తోందని, ద్రోహం చేసే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని విభజన హామీల అమలు విషయంలో ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తా రోకోలో మండల నాయకులు పారుపల్లి నరసింహారావు, ఏలూరి పూర్ణచందు, గుడిదే కృష్ణ, మరీదు ఈశ్వరమ్మ, మతాంగి శ్రీనివాసరావు, వంగల నరసింహ, తోటపల్లి ఆనంద్‌రావు, యంగల ఉజ్వల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని అక్రమ అరెస్ట్‌పై సిపిఐ నిరసన ధర్నా

## మోడి పర్యటనను వ్యతిరేకించాలని పిలుపు

**మధిర, జులై 07, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చలేని ప్రధాని మోడి తెలంగాణలో పర్యటించడం సిగ్గుచేటని, ఆయన పర్యటనను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ పట్టణంలోని ఆర్‌వి సర్కిల్లో పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఏర్పాటు, ఇంకా అనేకం తెలంగాణ ప్రజలకు, నిరుద్యోగ



యువతకు ఉపయోగపడే వాటిని 9 ఏళ్ళుగా నిర్లక్ష్యపు మాటలతో కాలయాపన చేస్తున్న మోడి ఏ ముఖం పెట్టుకుని తెలంగాణలో పర్యటించేందుకు వస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం కోసం పోరు సలిపిన పార్టీగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మోడి పర్యటన సందర్భంగా వరంగల్‌కు బయలుదేరి వెళుతున్న క్రమంలో ఆయనను అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమైన చర్య అని, ఇది ప్రశ్నించే గొంతుకను అడ్డుకోవడమేనని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చలేని నరేంద్రమోడి పర్యటనను తెలంగాణ ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మడుపల్లి లక్ష్మణ్, పంగా శేషగిరి, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఊట్ల రామకృష్ణ, మంగళగిరి రామానుజం, సిరివేరు శ్రీను, జల్లా బ్రహ్మం, షేక్ కొండా సాహెబ్, బుల్లి రావు, నాయకర్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన జడ్పీచైర్మన్ లింగాల

**మధిర, జులై 07, ప్రభాతవార్త**

మధిరలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి, ఇండోర్ స్టేడియం పనులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మాటలకే పరిమితమై అభివృద్ధి కుంటు పడిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత మధిరలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దానిలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి, ఇండోర్ స్టేడియం పనులు



వేగవంతంగా జరుగుతున్నాయని, త్వరలో పనులు పూర్తి చేసుకుని ప్రారంబించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పలు పనులకు శంకుస్థాపనలు



**బోనకల్ ప్రభాతవార్త:**

మండలం బ్రామ్మనపల్లి, నారాయణపురం గ్రామంలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరీ చేసిన ప్రతి గ్రామపంచాయతీ 10 లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేసిన దానిలో భాగంగా శుక్రవారం బ్రామ్మనపల్లి గ్రామంలో 10 లక్షలు, నారాయణపురం గ్రామంలో 10 లక్షలు అంచనగల సీసీ రోడ్లకు మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎంపీపీ కంకణాల ఎంపీడీఓ వేణుమాధవ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ జెర్రీ పోతుల, నారాయణఫుం సాధినేనికి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఈపీ అండ్ ఎన్‌పీఎస్‌ల రద్దు కోసం పాదయాత్రలు



**బోనకల్ ప్రభాతవార్త:**

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ) 2020, జాతీయ పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్)లను రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని జూలై 11, 12, 13 తేదీల్లో మండలాల్లో పాదయాత్రలు, బైక్ యాత్రలు నిర్వహించనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు తెలియజేశారు. టీఎస్ యుటిఎఫ్‌మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్ఈపీ, ఎన్‌పీఎస్‌ల రద్దుపట్ల రాజకీయ పార్టీలు తమ వైఖరి తెలియజేయాలని కోరారు. 17వ తేదీన రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షలు, 10న కేజీబీవీ, యూఆర్ఎస్ సిబ్బంది సమస్యలు పరిష్కారం కోసం ఛలో ఎస్‌పీడీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈనెల 9న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ఉమ్మడి జిల్లా సదస్సు భద్రాచలంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోరాట కార్యక్రమాలన్నింటిలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ప్రీతం, గుగులోత్ రామకృష్ణ, కమిటీ సభ్యులు చంద్రప్రసాద్, రమేష్, పుల్లారావు, గోపాలరావు, రంగారావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**అనంతగిరి, జూలై 7 ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘం జెఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయలో 19 గ్రామపంచాయితీల సిబ్బంది సమ్మె నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ రోజు సెలవు దినంగా ప్రకటించాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ. 19,500 చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు.




## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్

పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నడుస్తున్న జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచ



ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు, దళితులకు, గిరిజనులకు పూర్తి స్థాయిలో అత్యున్నత వైద్యం అందించాలనే ఉద్దేశంతో పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కార్పోరేట్ వైద్యుల నేతృత్వంలో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీసియన్లు, ఎక్స్‌రే టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులతో పాల్వంచలో నివసిస్తున్న వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి అవసరమున్నటువంటి వివిధ రకాల పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్, టీడీపీ రాష్ట్ర నాయకుడు కనగాల అనంతరాములు, ఆలకుంట శోభన్, కదలి సత్యనారాయణ, గండికోట సురేష్, దశ రాజు పాల్గొన్నారు.



## జీఎం పర్సనల్‌ను కలిసిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు

కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌కు చెందిన నాలుగు జాతీయ సంఘాల నాయకులు సింగరేణి జీఎం పర్సనల్ బి.హనుమంతరావును కలిసి మెమోరాండం అందించారు. 13.6.2023న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు కార్మికుల సమసనయల పరిష్కారం కోసం అన్ని జేబీసీసీఐ యూనియన్లకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని చెప్పినా యాజమాన్యం నేటికీ కూడా ఫీల్డ్ ఆఫీసర్లకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే గుర్తింపు సంగం ఎన్నికల కోసం కసరత్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, క్రిష్టోఫర్, రాజారావు, వైవీ రావు, త్యాగరాజన్, అభిషేక్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆత్మబంధువు కేసీఆర్...

### -పోడు పట్టాల పంపిణీలో

### ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి, జూలై 7 ప్రభాతవార్త :

పోడు భూములు సాగుచేసుకుంటూ పట్టాల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదివాసీ గిరిజన బిడ్డలకు ఆత్మబంధువుగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలో పోడు భూములు సాగుచేసుకునే 2177 మందికి పోడు పట్టాలను ఎమ్మెల్యే పోడు రైతులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మూకమామిడిలో 291, పాతగుండాలపాడులో 92, తిమ్మంపేటలో 169, పొగళ్లపల్లిలో 156, చౌటిగూడెంలో 100, తాళ్లపాయిలో 148, ములకలపల్లిలో 41, మాధారంలో 89, పూసుగూడెంలో 259, వీకే.రామవరం 222, సీతారాంపురం 173, గుట్టగూడెం 57, చాపరాలపల్లి 91, కమలాపురం 290 మందికి వీటిని అందించామని...దీంతో గిరిజనుల కలగా ఉన్న పోడు పట్టాల పంపిణీతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. గతంలో పోడు రైతులు భూములు సాగుచేసుకోవాలంటే అటవీ



అధికారులతో ఘర్షణలు, నిర్బంధాలకు గురికావాల్సి వచ్చేదని, అంతేకాకుండా పోడు రైతులపై ఆక్రమణలకు పాల్పడ్డారని అక్రమంగా కేసులను గత పాలకులు పెట్టారని...నేడు కేసీఆర్ పోడు పట్టాల పంపిణీతో గిరిజనులు ధైర్యంగా పోడు వ్యవసాయం చేసుకునే స్థాయికి ఎదిగారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తాళ్లపాయ పంచాయతీ మంగళిగుట్ట గ్రామానికి చెందిన మడకం నవీన్ కుమారుడికి గుండెలో రంధ్రం ఉన్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం కోసం ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఎల్వోసీ ఇప్పిస్తానని తెలిపారు. అనంతరం గుండాలపాడులో ఓ పొలంలో రైతులతో కలిసి పత్తి విత్తనాలను నాటి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అటుగా వెళుతుండగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న శిబిరం వద్ద ఆగడంతో వారు ఎమ్మెల్యేకు సమస్యలు పరిష్కరించేలా కృషిచేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీవో లక్ష్మయ్య, ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మండల నాయకులు పామర్తి వెంకటేశ్వర్లు, కోమళ్ల దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, మంగపతి, రాజారావు, పాలకుర్తి ప్రసాద్, తాటి ప్రవీణ్, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

జూలూరుపాడు, జూలై 7 - ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కేసీఆర్‌కి గుణపాఠం తప్పదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. పంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా 2వ రోజు జూలూరుపాడు మండల కేంద్రంలో కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 50 వేల గ్రామ పంచాయతీ కార్మికుల కృషి ఫలితంగా దేశంలో గ్రామ పంచాయతీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక అవార్డు గెలుచుకుంటుందని, అటువంటి కార్మికులకు పర్మినెంట్ చేయకుండా వేతనాలు పెంచకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాములు, ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, యాసా నరేష్, చాంద్‌పాషా, రాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ కానిస్టేబుల్‌ను సన్మానించిన కేటీపీఎస్ సీఈ

పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:



కేటీపీఎస్ 5,6 దశల విజిలెన్స్ కానిస్టే బుల్ జి.మధుకర్‌రెడ్డిని చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్‌రావు ఘనంగా సన్మానించారు. సేఫ్టీ కమిటీ సమావేశంలో గత ఏడాది కాలంగా విజిలెన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ విధులు నిర్వహించిన విజిలెన్స్ కానిస్టేబుల్ మధుకర్‌రెడ్డి జెన్కో చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ముత్యంరెడ్డి ఆఫీస్ నుంచి వచ్చిన ప్రశంశా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్, రామారావు, నాగయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి బలవన్మరణం

చండ్రుగొండ, జూలై 7 - ప్రభాతవార్త:



మండలంలోని దామరచర్ల గ్రామానికి చెందిన గౌర కాటమరాజు (30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం దామరచర్ల గ్రామానికి చెందిన కాటమరాజు గౌరెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. మృతుడు కొంత కాలంగా నుంచి మధుమేహంతో బాధపడుతున్నాడు. షుగర్ బాగా పెరగడంతో ఆరోగ్యం చిక్కిపోతుంది. గ్రామస్తులు పలువురు ఎందుకు ఇలా బక్కచిక్కిపోతున్నావని అడుగుతుండేవారు. మృతుడు దీన్ని అవమాన భారంగా భావించి గురువారం సాయంత్రం తన పొలం సమీపంలో పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పురుగుల మందు సేవించిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కాటమరాజును చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి భార్య రజిని, కుమార్తె యామిని, కుమారుడు నరసింహారావు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయలక్ష్మి తెలిపారు.

## గ్రామపంచాయతీ వర్కర్లతో చర్చలు జరిపి వారి సమ్మెను విరమింప చేయాలి: న్యూడెమోక్రసీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్ల బూర్గంపహాడ్, సారపాక శిబిరాన్ని ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, పాల్వంచ, బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబులు ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్‌కి రూ.19వేలు వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారికి ఆదివారం, జాతీయ సెలవులు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ అయినాక ఐదు లక్షల ఇవ్వాలని వారన్నారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వర్కర్లే ఉండరని చెప్పిన కేసీఆర్ నేడు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్లని మల్టీపర్పస్ విధానం పేరుతో తీసివేదయం కోసం ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. తక్షణమే గ్రామపంచాయితీ వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియూ)గా కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వైఎస్‌రెడ్డి, వేములపల్లి దుర్గారావు, బర్ల రామకృష్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతీ మొక్క సంరక్షించబడాలి: జెడ్పీ సీఈవో

చుంచుపల్లి, జూలై 7 - ప్రభాతవార్త:



ప్రతీ మొక్క సంరక్షించడాలని, ఇందుకోసం తగిన చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత అన్నారు. మండలంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా ఆమె పర్యటించారు. నందాతండా, రామాంజనేయకాలనీ, వెంకటేశ్వరకాలనీ గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను సందర్శించి ప్రతీ మొక్క రక్షింపబడాలని, నర్సరీల్లో ఎదిగిన మొక్కల తరలింపు, గ్రేడింగ్ తక్షణం నిర్వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ఫ్రైడే డ్రైడే, మంగళవారం డ్రైడే కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ వర్షపు నీరు నిల్వ ఉన్న చోట తక్షణం ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. సైడ్ కాలువలు తక్షణ పూడిక తీసి బ్లీచింగ్ చల్లించాలని అన్నారు. ఆమె వెంట ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జరుపల రవికుమార్, అజ్మీరా ఇందిరా, బొల్లం వసంత పాల్గొన్నారు.

## జనం మెచ్చిన ప్రజా వైద్యులు నాగరాజు

కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:



కొత్తగూడెం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ జనం మెచ్చిన ప్రజా వైద్యుడిగా డాక్టర్ నాగరాజు పేరుతెచ్చుకున్నారని, ఆయన సేవలు మరింత విస్తరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని నాగరాజు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ నాగరాజును శాలువ కప్పి సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వైద్య విద్య వ్యాపారంగా మారిన ప్రస్తుత పరిస్థితిలో డాక్టర్ నాగరాజు అందుకు భిన్నంగా మధ్య తరగతి వర్గాలకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ సురేష్‌బాబు, వై.శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, బోయిన విజయకుమార్, అజీజ్, డాక్టర్ రమేష్, ఎంవీ చౌదరి, తాటిపల్లి శంకర్‌రావు, మద్దెల శివకుమార్, నర్సింహారావు, రవి, గుత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కూనంనేని అరెస్టుపై పెల్లుబడికిన నిరసన

కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:

విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్రమోడీకి తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతిక హక్కు లేదని, గడిచిన తొమ్మిదేళ్లలే తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీస్తున్న తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పి ఇక్కడ పర్యటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రశ్నించారు. విభజన హామీలను విస్మరించి మోడీ తెలంగాణ పర్యటిస్తున్న సందర్భంగా వరంగల్‌లో సీపీఐ చేపట్టిన నిరసన కార్యక్రమంలో కనంనేని, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైటాయించి పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా లాంటి హామీలను నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతున్నారని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ భక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ నిరసనలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేషన, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ప్రజా సంఘాల నాయకఉలు పాల్గొన్నారు.



## కార్మికుల సమ్మెకు తాటి సంఘీభావం

ములకలపల్లి, జూలై 7:



ములకలపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ములకలపల్లి మండలంలో పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్లకు రూ.15,600, బిల్‌కలెక్టర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లకు రూ.19,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంగళిగుట్టలో నవీన్ కుమారుడిని పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం బోనాల వేడుకలో పాల్గొని అమ్మవారికి తాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలంలో రైతులు పండించిన పంటలు పుష్పలంగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైటి రాజేష్, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు, పాలకుర్తి రవి, సత్యనారాయణ, శెనగపాటి రవి, జహీర్, సోయం చిన్నారి, దుగ్గి సంపత్, రాజు, సూర్యనారాయణ, రాజు, కోండ్రు బాలకృష్ణ, జయరామ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలిస్తున్నాం... బీఆర్‌ఎస్‌కి మద్దతు తెలిపి కేసీఆర్‌కు అండగా ఉండండి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:

పోడు పట్టాలిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి కేసీఆర్‌కు అండగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో గిరిజన రైతుల పోడు భూములకు అంగరంగ వైభవంగా వనమా పట్టాలు అందజేశారు. కోడిపుంజుల వాగు, యానంబైలు, పునుకుల, ప్రభాత్‌నగర్, సూరారం, బసవతారకం కాలనీ, రంగాపురం, తోగ్గూడెం, దంతెలబోర పంచాయతీలకు చెందిన 374 మంది లబ్దిదారులకు 834 ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. ప్రతీ ఒక్క రైతుకు రైతుబంధు, రైతుబీమా వర్తిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 4.60 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్ల కల, ఎన్నో ఏళ్ల ఆరాటం, ఎన్నో ఏళ్ల పోరాటం ఈనాడు నెరవేరిందన్నారు. పోడు పట్టాలకు సర్వహక్కులు లభిస్తాయన్నారు. పోడు రైతులకు త్వరలోనే త్రీఫేస్ కరెంట్, గిరివికాసం పథకం కింద వంద శాతం సబ్సిడీతో మోటార్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంపీడీవో అప్పారావు, ఏవో శంభోశంకర్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, మహిపతి రామలింగం, మండె వీరహన్మంతరావు, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మంతపురి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బావిబాట

కొత్తగూడెం టౌన్, జూలై 7 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బావిబాట కార్యక్రమాన్ని నఇర్వహించారు. ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ ఆధ్వర్యంలో జరిగిన గేట్‌మీటింగ్‌లో త్యాగరాజన్ మాట్లాడుతూ... ఈ ఏడాది వచ్చిన లాభాల్లో కార్మికులకు 35 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీకే ఓపెన్ కాసన్‌ట ఎన్విరాన్‌మెంట్ పర్మిషన్ త్వరగా వచ్చే విధంగా సింగరేణి యాజమాన్యంకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఎంతో అనుభవం ఉన్న సీనియర్ టెక్నీషియన్ సైమన్స్ తన మిత్రబృందంతో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, అశోక్, నాగభూషణం, లక్ష్మణబావు, విశ్వేశ్వరరావు, శంకర్, బిక్షపతి, వెంకటస్వామిలు పాల్గొన్నారు.

## జీఎం సెక్యూరిటీని సన్మానించిన మాలమహానాడు నాయకులు

కొత్తగూడెం టౌన్, జూలై 7 - ప్రభాతవార్త:



సింగరేణి కార్పోరేట్ జీఎం సెక్యూరిటీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బీఆర్ దీక్షితులును మాలమహానాడు రాష్ట్ర నాయకులు, బీఆర్ఎస్ నాయకులు మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి పూలమొక్కను బహుకరించారు. ఇప్పటి వరకు సింగరేణికి విశిష్ట సేవలు అందించిన మీరు సింగరేని జీఎం రక్షణ అధికారిగా సింగరేని ఆస్తుల రక్షణకై అశేష సేవలందించి సింగరేణి మనుగడకు కృషి పలుపుతారని ఆకాంక్షించారు. సెక్యూరిటీ ఆఫీసర్ వేణు మాధవ్, జే. శ్రీనివాస్, జాన్సన్ సుధాకర్, వెంకటరెడ్డి, సింగర్ ఆఫ్ సింగరేణి అల్లి శంకర్, కూరపాటి రవీందర్, సబ్బారపు నాగేందర్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే నిరవదిక సమ్మె

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 7 - ప్రభాతవార్త:

సమస్యలను పలుమార్లు ప్రభుత్వం తీసుకెల్లినా నిర్లక్ష్యం వహించడం వల్లే గ్రామ పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మెకు పూనుకున్నారని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కనీస వేతనాలు, పనిభద్రత, చట్టబద్ద హక్కులు డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుందన్నారు. విదులను బహిష్కరించిన చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో పాల్గొన్నారు. గుత్తుల సత్యనారాయణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రాములు కాదు... రావణుడు...

**- కీచకుడు...వీడు.. నయవంచకుడు...**

**- విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ భర్త...**

**- బాలికల వసతి గృహంలో పురుషులకు నో ఎంట్రీ... కానీ వీడికి ఎంట్రీ ఎలా ఉంది...**

**- రెగ్యులర్ పోస్టు పీఎంహెచ్ బాలుర హాస్టల్‌లో... కానీ డిప్యుటేషన్‌పై బాలికల హాస్టల్ వార్డెన్‌గా...**

**- జిల్లా మొత్తం సొంతగూటికి చేరినా... డిప్యుటేషన్ వదలని వార్డెన్**

**- భర్త అరాచకాలకు భార్య ప్రోత్సాహం**

**- జీతం ఓ చోట.. పని ఇంకో చోట...**

**- పదేళ్లుగా డిప్యుటేషన్‌లో ఉన్నా పట్టించుకోని ఏటీడబ్ల్యూవో**

**- ఈ విషయాలు బయటికి రాకుండా రూ.6 లక్షలు డీల్.?**

**- ఎక్కడ పనిచేసినా విద్యార్థినులకు ఆమె భర్త వేధింపులు తప్పడం లేదు**

**- హాస్టల్ పక్కనే అతని ఆశ్రమ పాఠశాల**

**- విచారణ అధికారుల నివేదికలోనైనా గుట్టురట్టయ్యేనా.?**

*పాల్వంచ, జూలై 7 - ప్రభాతవార్త:*

"గురు బ్రహ్మ.. గురు విష్ణు... గురుదేవో మహేశ్వరహా... గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమహః... ఈ శ్లోకం అందరికీ తెలుసు... గురువు అనే పదానికి అంత విలువ ఉంది... కానీ వీడు గురువు వేషంలో ఉన్న రావణుడు... కీచకుడు... నయవంఛకుడు... ఉన్నత చదువులు చదివిన కామాంధుడు... సంస్కారహీనుడు... కామంతో కళ్లు మూసుకుపోయిన కసాయివాడు... నీఛుడు.. నికృష్టుడు... తన కామదాహం తీర్చుకోవడానికి భార్యతో కలిసి విద్యార్థినులను వేదిస్తున్న బేవకూఫ్ వీడు... పేరు ఆ శ్రీరామచంద్రుడి పేరు పెట్టుకొని చేసేదంత రావణ చాష్టలు... అందరూ తన బిడ్డల వయస్సు ఉన్న ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న చెండాలుడు... అసలు ఇలాంటి వీధి కుక్కలు కనపడితే తరిమితరిమి కొట్టి చంపాలి... కుక్కలైనా సరే తన యజమాని పెట్టే ముద్దకు విశ్వాసంతో పనిచేస్తుంది... కానీ ఈ చిత్తకార్తె కుక్క మాత్రం సర్కార్ కొలువులో ఉండి... పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన వాడు... నీఛ నికృష్ట చేష్టలకు పాల్పడుతూ యావత్ ఉపాధ్యాయ లోకం సిగ్గుతో తలవంచుకొని ఉండే పరిస్థితిని కల్పిస్తున్నాడు... సొసైటీలో పెద్ద మనిషిలా తిరిగే వీడు చేసేదంత చీకటి వ్యవహారమే. పాపం తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేక... తమ గ్రామాలకు పాఠశాలలు దూరంగా ఉండటం... గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల పోషణ కష్టంగా ఉండి బడికి పంపకుండా పనికి తీసుకెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని అనుకొని వసతి గృహాల్లో చేర్పిస్తే... ఇలాంటి కీచకుడి వల్ల ఆడపిల్లలను హాస్టళ్లకు పంపాలంటేనే భయాందోళన చెందే పరిస్థితులు దాపురిస్తున్నాయి... ఉపాధ్యాయులకు ఏదైనా ఒక చిన్న సమస్య వస్తే కదిలివచ్చే సంఘాలు... ఇలాంటి కీచక ఉపాధ్యాయుడి గురించి తెలిసినా ఎందుకు నిలదీయడం లేదు... ఇలాంటి వాడికి శిక్షపడేలా ఎందుకు చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు..."

పాల్వంచ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సదరు దుర్మార్గుడు... తన పాఠశాలకు ఆనుకొని ఉన్న బాలికల వసతి గృహంలో ఉండే తన భార్య వార్డెన్ చొరవతో తరచూ హాస్టల్‌కు వెళ్లేవాడు. అయినా బాలికల వసతి గృహంలో పురుషులకు ఎలాంటి అనుమతి ఉండదు. అసలు తమ పిల్లలను చూడటానికి తల్లిదండ్రులు వస్తే తల్లులను అనుమతించి తండ్రులను గేట్ బయటే ఉంచే వారు. కానీ ఏకంగా వీడు హాస్టల్‌లోనే మకాం వేసి ఆడపిల్లలను వేదిస్తున్నాడంటూ వీడికి ఎంత సపోర్టు ఉండాలి. అయినా విద్యార్థినులను సరిగా చూసుకోవాల్సిన హాస్టల్ వార్డెన్ ఏం చేస్తున్నారు. తన భర్త ఏం చేసినా పర్వాలేదులే.. హాస్టల్‌లో ఉండే పిల్లల గురించి ఎక్కువగా ఎవరు పట్టించుకుంటారు.. నా భర్తే కదా.. తన సుఖం... సంతృప్తి కోసం నేను సపోర్టు చేయకపోతే ఇంకెవరు సపోర్టు చేస్తారని అనుకుందో ఏమో ఆ మహా ఇల్లాలు కానీ... ఏకంగా తమ బిడ్డల వయస్సు ఉండే పిల్లలను వేదిస్తున్నా చూస్తు ఊరుకుంటోంది... భర్తను అదుపులో ఉంచాల్సిన భార్య... భర్త ఏం చేసినా నోరుమూసుకొని ఉంటున్నారంటే వీళ్ల బందానికి ఏం పేరు పెట్టాలో కూడా అర్థం కావడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. చాలా మంది ఇది కలియుగం అని ఎందుకంటారో వీళ్ల జంటను చూస్తేనే అర్థమవుతుందని చెప్పకనే చెప్తున్నారు. ఎంత మహాఇల్లాలు అయినా సరే తన భర్త చెడు మార్గంలో పయనిస్తుంటే మంచి మార్గంలో పెట్టాల్సింది పోయి భర్తతో పాటు ఆమె కూడా ఈ పాపంలో పాలుపంచుకుంటున్నారంటే వీరిద్దరు ఎంతకు తెగించారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆమె పనిచేయాల్సింది మాత్రం పాల్వంచలోని బాలుర పోస్టు మెట్రిక్ హాస్టల్‌లో... కానీ ఆమె మాత్రం పదేళ్లుగా బాలికల వసతి గృహంలో ఇంచార్జి వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారంతా ఇటీవల జిల్లాలోని తమతమ స్థానాల్లో విధులు నిర్వహిస్తుంటే ఈ మేడం గారికి మాత్రం ఎవరు వెనక్కి పంపించలేకపోయారు. అంతా చూసుకోవాల్సిన ఏటీడీవో సార్... మరీ ఏం చేస్తున్నాడో... అసలు ఆయనకు సోయి ఉందో లేదో అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. డబ్బులు తీసుకునేది మాత్రం పీఎంహెచ్‌లో... విధులు మాత్రం వసతి గృహంలో... అయితే తన భర్త అండదండలతోనే ఆమెకు ఆ పోస్టు నుంచి తొలగించడం లేదంటూ పలు ఆరోపణలు వస్తున్నాయి...

**- కీచకుడు...వీడు.. నయవంచకుడు...**

ఏమయ్యా... నీకు సిగ్గు సెరం ఉందా... అసలు నువ్వు టీచర్‌వేనా... నీ బుద్ధి ఇలా వక్రంగా ఉంటే పిల్లలకు నువ్వు ఎలాంటి విద్యాబుద్ధులు నేర్పిస్తావయ్యా... అసలు నువ్వు మనిషివేనా... నీకు జల్సాలు చేయడానికి... ఒక మంచి హోదా ఉండటానికి ప్రభుత్వ కొలువునా... తన కామం తీర్చుకోవడానికి అభం శుభం తెలియని బాలికలా... వీడు మనిషి పుట్టుక పుట్టాడే కానీ... కీచకడు... రాక్షసుడు... ఇలాంటి వారికి అసలు పరువే ఉండదు. వీడి కడుపున పుట్టిన వారితో వేరేవారు ఎవరైనా ఇలా చేస్తే ఊరుకుంటాడా... అసలు ఇతరుల పిల్లలతో ఇలా నీచమైన పనులు చేసే బదులు... తన కడుపున పుట్టిన బిడ్డలతోనే తన కామం తీర్చుకోవచ్చుగా అంటూ అతని గురించి తెలిసిన వారు ఆరోపిస్తున్నారు. తన కడుపున పుట్టిన వారే పిల్లలు... ఇతరులుకంటే పిల్లలు కారా... తనకంట్లో ఎవరు మంచిగా కనిపిస్తే వారిని వదలడు. అసలు మనోడి రాసలీలలు అన్నీ ఇన్నీ కావు... కొత్తగూడెం బూడిదగడ్డలో పనిచేసిన సమయంలో కూడా తన భర్త అరాచకం ఇలా ఉండేది. ఇల్లెందు క్రాస్‌రోడ్‌లోకూడా ఓ అమ్మాయితో తిరుగుతూ దొరికిపోయాడు. పాల్వంచ బొజ్జాయిగూడెం హాస్టల్ సమీపంలో చెట్ల పొదల్లో రాసలీలలు చేస్తూ అందరి కంట పడ్డాడు. ఉల్వనూరులో కూడా మనోడు మంచి రసికుడే... ఇప్పుడు పాల్వంచలో... ఇలా అన్నిచోట్ల తన కీచక బుద్ధిని చూపిస్తున్నాడు.

**- నిబందనలు ఎందుకు పాటించడం లేదు...**

పాల్వంచలోని గిరిజన బాలికల వసతి గృహం గేట్ పక్కన దిమ్మెకు "ఈ హాస్టల్ సీసీ కెమేరా పర్యవేక్షణలో ఉంది... అధికారుల అనుమతి లేకుండా ఎవరూ లోనికి రాకుడదూ... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారు..." అంటూ రాసిపెట్టారు. ఈ బోర్డులో రాసిన పోలీసుల ఫోన్ నంబర్లు అన్ని పాతవే. ప్రస్తుతం ఉన్న వారి నంబర్లు కావు... అయితే సదరు వార్డె భర్త రాములుకు ఎవరు అనుమతి ఇచ్చారు. వాడు ఎలా హాస్టల్ లోపలికి వస్తాడు. అంటే అతను వచ్చివెళ్లేటప్పుడు సీసీ కెమేరాలు పనిచేయవా... లేదా రికార్డు అయిన డేటా మొత్తం డిలీట్ చేసేస్తున్నారా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అందరికీ కనపడేలా బోర్డు రాయించిన వారు ఎందుకు నిబంధనలు పాటించడం లేదు. అసలు పేరుకే నిబంధనలా... వాటిని అమలు చేయడం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

**- విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వార్డెన్ భర్త...**

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడు. ప్రతీ విద్యార్థినిని తన కూతురితో సమానంగా చూసుకోవాల్సిన స్థితిలో కన్నుమిన్ను కానరాని స్థితిలో కూతురులా చూడాల్సిన విద్యార్థినులపై లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మాస్టార్ తన వంకరబుద్ధిని బయటపెట్టాడు. బాలికల వసతి గృహంలో ప్రవేశించకూడదన్న కనీస జ్ఞానం లేకుండా రాత్రి, పగలు అన్న తేడాలు మరిచి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న గిరిజన బాలిక కళాశాల వసతి గృహం వార్డెన్ భర్త వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థినులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా ఎవరూ నోరు మెదపడం లేదు. ఈ విషయాలు ఏవీ బయటికి రాకుండా ఉండేందుకు సదరు వ్యక్తి రూ.6 లక్షలు లంచం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉన్నతా అధికారులు, సిబ్బంది, మీడియాకు, ఇతరులకు, విచారణకు వచ్చే వారికి కూడా డబ్బులు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థినులు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విచారణ చేస్తున్నారని చెప్పినా ఆ విచారణలో సదరు వ్యక్తి గుట్టు రట్టవుతుందా.. లేదా కాసులకు కక్కుర్తి పడిన వారు నిజాన్ని దాచి అబద్దాన్ని తెరపైకి తీసుకొస్తారో తెలియడం లేదు.

**- విచారణ నివేదికలు ఐటీడీఏ పీవోకు ఇస్తారు: చంద్రమోహన్, ఏటీడీవో, పాల్వంచ**

విచారణ ఇంకా నివేదికలు రాలేదు. అయినా ఆ నివేదికలు అన్ని పీవో సార్‌కు ఇస్తారు. నేనే వెళ్లి విచారణ చేశా. ఎవరూ ఏమీ చెప్పలేదు. విచారణకు వెళ్లిన ఇద్దరు అధికారిణులే నివేదిక ఇచ్చారు. అయితే ఈ విషయాలేమీ తన దృష్టికి రాలేదు... ఇలా సదరు ఉపాధ్యాయుడిని కాపాడేందుకు ఏటీడీవో ప్రయత్నిస్తున్నట్లు ఆయన మాటల్లోనే అర్థమవుతోంది. పాల్వంచలోనే ఉన్నా కానీ హాస్టల్‌లో ఏం జరుగుతుందో ఎందుకు ఏటీడీవోకు తెలియదు... అసలు మగవారు ఎవరు హాస్టల్‌లోనికి ప్రవేశించకూడదని రూల్స్ ఉన్నా ఈ వ్యక్తి ఎలా వెళ్తున్నాడు అని అడిగితే... నేను వెళ్లి అడిగినా విచారణలో ఎవరూ ఏమీ చెప్పడం లేదని సదరుఅధికారి మాటను దాటవేస్తు మాట్లాడుతున్నాడు.

**- కఠినంగా శిక్షించాలి : క్రాంతి, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి**

ఇలాంటి కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి. అసలు నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్‌లోకి అనుమతిస్తున్న సదరు హాస్టల్ వార్డెన్‌పై కూడా చర్యలు తీసుకోవాలి. ఇదంతా తెలిసినా ఏం చేయాలేని అధికారిని కూడా సస్పెండ్ చేయాలి. ఉపాధ్యాయ వృత్తిలో మాయని మచ్చలా తయారైన వాడిని సమాజం నుంచి బహిష్కరించాలి. ఇలాంటి వారిని సస్పెండ్ చేసి కటకటాల పాలు చేయాలి. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అవమానపర్చేలా తయారైన ఇలాంటి వారికి బుద్ధి రావాలన్నా, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలన్నా తగిన గుణపాఠం చెప్పక తప్పదు.

# ఐటిడిఏ ఉపాధ్యాయుల విద్యా సదస్సును విజయవంతం చేయాలి

**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్ సింగ్, ఎస్.కృష్ణ**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖలో పాఠశాలల మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్స్ చేపట్టాలని, కొత్తగా ఉపాధ్యాయ పోస్టులు నియామకం కొరకు ప్రత్యేక డిఎస్సీ వేయాలి, ఏజెన్సీ డీఈఓను నియమించాలి, కన్వర్టెడ్ అయినా ఆశ్రమ పాఠశాలలకు వెంటనే పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక రిజల్ట్ ఫండ్ మంజూరు చేయాలని, ఆశ్రమ పాఠశాలకు




పర్మనెంట్ వార్డెన నియమించాలని, 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని, మొదలగు డిమాండ్లతో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జూలై 9 ఆదివారం రెడ్డి సత్రం భద్రాచలంఓ జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఐటిడిఏ ఉపాధ్యాయులను, టిఎస్ యూటీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్ సింగ్, ఎస్.కృష్ణ పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

# డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు

**-ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే**

**-దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా చర్యలు**

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ సమావేశాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. వానాకాలం నేపధ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఈ మేరకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం, డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, ఎక్కువగా కుడతాయని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు, సలహాలను వివరించారు.




పూల కుండి, కూలర్లు, పాత టైర్లల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, డెంగ్యూ దోమలు మన పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడతాయి కావున నీటిని నిలువ ఉంచవద్దని అన్నారు. ఈ దోమలు పగటి పూట




కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన ముమ్మరం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల మందులను సరఫరాల చేస్తుంది. కాబట్టి అన్ని బస్తీ దవాఖానా, పీహెచ్సీ లలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగ నిర్ధారణ అయిన వారికి అవసరమైన మందుల కిట్లను వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సహాయక కమీసనర్ మల్లీశ్వరి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్లు, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లా రోజ్ లీనా, పాకాల పాటి విజయనిర్మల, దాదే అమృతమ్మ, తేజావత్ హుస్సేన్, దండా జ్యోతిరెడ్డి, మలీద్ వెంకటేశ్వర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.




## కాటి కాపరుల ఆధ్వర్యంలో మరణ నమోదు ఫారాలు పంపిణీ

ఖమ్మం, జూలై 07, (ప్రభాతవార్త) :



నగరంలోని ప్రకాష్‌నగర్, బల్లెపల్లి, కాల్వొడ్డు, మున్నేరు హిందూ స్మశాన వాటిక వైకుంఠదామాలలో మృతదేహాలను ఖననం చేసిన వారి కుటుంబ సభ్యులకు కాటి కాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో సభ్యులు సొంత ఖర్చులు వెచ్చించి శుక్రవారం ఉచితంగా మరణ నమోదు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.... ఫారాలు పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని తెలిపారు. మృతదేహాలకు ఖననం చేసిన కుటుంబ సభ్యులు బాధలో ఉండి, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి డెత్ సర్టిఫికెట్ పొందడంలో జాప్యం చెస్తూ పడుతున్న కష్టాలను చూసి ఫారాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహానికి ఖననం చేసిన వెంటనే వైకుంఠదామాలలో ఉండే కార్పొరేషన్ స్టాఫ్‌కు వివరాలతో ఫారం పూర్తి చేసి ఇచ్చి ఆన్‌లైన్ చేసుకుని డెత్ సర్టిఫికెట్ సులువుగా పొందవచ్చని సూచించారు. కాటి కాపరులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో జీవిస్తున్నాం. కాటి కాపరుల కుటుంబాల దీన పరిస్థితిని ఆలోచించి మున్సిపల్ నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌లు మాకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పించాలని వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పంది వేణు, ఏపూరి తరుణ్, కొలికపొంగు సైదులు, పడిశాల వీరస్వామి, కొలికపొంగు కాశయ్య, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూవిజన్‌లో చాక్లెట్ ఫెస్ట్

ఖమ్మం విద్యావిభాగం, జూలై 07, (ప్రభాతవార్త) :



ప్రపంచ చాక్లెట్‌ను నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ తెలిపారు. ప్రపంచ చాక్లెట్ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన చాక్లెట్ ఫౌంటెన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చాక్లెట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ మాట్లాడుతూ.... చాక్లెట్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, విరివిగా ఉపయోగించకుండా మోతాదులో తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ఎండి అబాద్ అలీ, ఎం వాసంతి, అముల్ ముభీన్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):



ఈనెల 12 నుంచి 16 వరకు విజయనగరం జిల్లా రాజాంలో జరగబోయే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు మాస్టర్స్ విభాగంలో, 74 కేజీల విభాగంలో, మహంతి వెంకటకృష్ణజి, 83 కేజీల విభాగంలో మహమ్మద్ అబ్బాస్, 94 కేజీల విభాగంలో ఎస్‌కే.అబ్దుల్ ఫరూక్, 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్‌రావు ఎంపికైనట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు గతంలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లాయర్ తిరుమలరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు తదితరులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):




ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భూస్థాయి నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ శ్రేణులు బూత్ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రజ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువచ్చే విధంగా శ్రమించాలని ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోనే ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో ప్రజల్లోనికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేసే పతకాలను తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేవ్వరరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ళ వెంకటేష్, రాసామాల రాము, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంఠ, యూత్ కాంగ్రెస్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త నిఖిల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆర్.బి.ఎస్.కే వైద్యబృందం శుక్రవారం విద్యార్థినీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా.కే.ఏ.ఎం.వినయ్, డా.సీ.శకుంతల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా చర్మవ్యాధులు, దంత సమస్యలు, రక్తహీనత తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డీ.నాగమణి, ఏఎన్ఎం కళ్యాణి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి అభినందనలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం (ప్రభాతవార్త):



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకులం కళాశాల, పాఠశాల, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల మే మాసంలో సప్లమెంటరీ పరీక్షల వ్రాసిన ఫలితాలు వెలువడ్డాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం గురుకుల కళాశాల, పాఠశాల, ఈఎంఆర్ఎస్ స్కూల్‌లో సప్లమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థుల రిజల్ట్ అనుకున్న దానికంటే ఎక్కువ శాతం పాస్ అయ్యారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో 21 కాలేజీలు ఉండగా పది కాలేజీలు బాలికలవి, ఉండగా 210 మంది బాలికలు పరీక్షలు రాయగా 96 మంది పాసయ్యారని, 114 మంది ఫెయిలయ్యారని, బాలురకు 11 కాలేజీలు ఉండగా 151 మంది బాలుర పరీక్షలు రాయగా 76 మంది పాసయ్యారని, 75 మంది ఫెయిలయ్యారని, అలాగే ఇంటర్మీడియట్ సెకండియర్‌లో బాలికల ఏడు కాలేజీలు ఉండగా 85 మంది పరీక్షలు రాయగా 64 మంది పాసయ్యారని, 21 మంది ఫెయిలయ్యారని, బాలురవి ఏడు కాలేజీలు ఉండగా 70 మంది పరీక్షలు రాశారని 45 మంది పాసయ్యారని, 25 మంది ఫెయిలయ్యారని 70 శాతం రిజల్ట్ వచ్చిందని ఆయన అన్నారు. పదవ తరగతిలో ఆరు బాలికలవి, ఆరు బాలు రవి, రెండు ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో ఉండగా బాలురు, 30 మంది పరీక్షలు రాయగా 29 మంది పాసయ్యారని, ఒకరి ఫెయిల్ అయ్యారని, బాలికలలో 75 మంది పరీక్షలు రాయగా 65 మంది పాసయ్యారని 10 మంది ఫెయిలయ్యారని, ఈఎంఆర్ఎస్ బాలుర బాలికలు కలిసి 45 మంది పరీక్షలు రాయగా 43 మంది పాసయ్యారని ఇద్దరు ఫెయిల్ య్యారని ఓవరాల్గా 91 శాతం రిజల్ట్ వచ్చిందని ఆయన అన్నారు.




# జీత భత్యాల పెంపు వెంటనే అమలు చేయాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై. రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 :* సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ కన్వీయన్స్ డ్రైవర్లకు రావల్సిన జీతభత్యాల పెంపు వెంటనే అమలు చేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై. రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక ఐటీయూసీ కార్యాలయంలో పలువురు సింగరేణి ప్రైవేట్ డ్రైవర్స్ ఏఐటీయూసీ యూనియన్‌లో చేరడంతో అందర్నీ ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు అండగా ఉంటామని, హక్కుల కోసం పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, సురేందర్, మేకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజు మృతికి సిపిఐ నాయకుల నివాళి

*మణుగూరు రూరల్,.జూలై 07 (ప్రభాతవార్త):* మణుగూరు మున్సిపాలిటీ శివలింగాపురం గ్రామానికి చెందిన దాట్ల ప్రభురాజు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి, రాష్ట్ర సమితి నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, అక్కి నరసింహారావు, నర్సర్, కుటుంబరావులు మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి.పూలమాలవేసి..రాజు అమరహే అంటూ నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. చిన్న వయసులో మరణించడం దురదృష్టకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర

**-పోలెబోయిన శ్రీవాణి**

*మణుగూరు రూరల్,.జూలై 07 (ప్రభాతవార్త):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం, మణుగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి శుక్రవారం కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 13వ రోజు మణుగూరు పట్టణంలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సురక్షాబస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా, సినిమాహాల్ సెంటర్, అంబేద్కర్ చౌరస్తా వరకు పాపుల నిర్వాహకులను, ప్రతి ఇంటి తలుపుతట్టి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అదేవిధంగా హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్‌పై ప్రజలకు అవగాహన.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, చేపట్టబోయే పథకాలు ప్రజలకు వివరించి చైతన్య పరిచారు. తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రజా యాత్రలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, తుపుడి శ్రీను, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈపీ ఎలక్ట్రీసియన్, ఫిట్టర్లు బదిలీల కొరకు వెబ్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై07:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు ఇంటర్ ఏరియాబదిలీల కొరకు ఈపీ ఎలక్ట్రీసియన్, ఈపీ ఫిట్టర్లు వెబ్‌కౌన్సిలింగ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఏరియాలో 30 మంది ఈపీ ఎలక్ట్రీషియన్లు, 22 మంది ఈపీ ఫిట్టర్లు ఈ కౌన్సిలింగ్‌లో పాల్గొన్నట్లు. వారు కోరుకున్న ఏరియాలకు వారిని బదిలీ చేయడం జరిగిందని ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఏరియా అధికారులు వెంకటేశ్వర్‌రావు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, సురేష్, అబ్దుల్‌షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**-మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై07:* నాణ్యమైన విద్యకు కేరాఫ్‌గా మారిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు విద్యార్థులు అడ్మిషన్ పొందాలని, అందరూ దోస్త్ ఆప్షన్ ద్వారా ఎన్నుకోవాలని ఈ నెల 14వరకు థర్డ్‌ఫేస్ అడ్మిషన్ అవకాశం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ కోరారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న కళాశాలలో విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పించాలని, ముందు విద్యార్థులు దోస్త్ ఆన్‌లైన్‌లో చేయించుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రవేశాల కోసం వెంటనే అన్ని వివరాలను దోస్త్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని కళాశాలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కార్మికులపై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

**-పంచాయితీ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ**

*మణుగూరు రూరల్,.జూలై 07 (ప్రభాతవార్త):*



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పనిచేసే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాని చేస్తున్న సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నేత పిరినాకి నవీన్ అధ్యక్షతన సమన్వయంతో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు బట్ట విజయగాంధీలు మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల న్యాయ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో కలిసే వచ్చే ప్రజా సంఘాలతో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, వెలగపల్లి జాన్, బోగా రాజలింగం, లక్ష్మణ్, కూరపాటి సౌజన్య, షకీల్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హక్కులు కల్పించాలి

**-గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ**



**సంఘాల జేపీసీ కన్వీనర్ ఆర్.మధుసుదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07 :* రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని, వారికి ఇతర చట్టబద్ద హక్కులు కల్పిం చాలని గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జేపీసీ కన్వీనర్ ఆర్.మధుసుదన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకుండా కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. ఇప్పటికైన బెదిరింపు ధోరణి మానుకొని వారి సమస్యలు పరిష్కారంకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*చింతకాని ప్రభాతవార్త :*



మండల పరిధిలో నేరడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రవింద్ర పాల్గొని మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోట రవి, కోట శంకర్ రావు, కోట బిక్షం, కోట వినోద్, కోట ముత్తయ్య కనకపూడి సురేష్, సొంపోగు శంకర్‌రావు, వంకాలయ మంగయ్య తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలతో పాటు ఎమ్మార్పిఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలి

**-మోడీ గో బ్యాక్ .. సీపిఐ**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



శనివారం ౦ తెలంగాణ రాష్ట్ర పర్యట నకు విచ్చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలని తెలంగాణకు రావాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వరంగల్ నగరంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేయడం నిరసిస్తూ సిపిఐ ఆధ్వరనంయలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టన కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రావాల్సినటువంటి విభజన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బయ్యారం కేంద్రంగా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని తెలంగాణలో కాజీపేట రైల్వే కోచ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయం కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసే విధంగా కేంద్రం జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటాను అందజేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాచలం పట్టణానికి అనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు ఇవ్వాలని ఎందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ బత్తుల నరసింహులు, హిమాం ఖాసిం, కల్లూరి శ్రీరాములు, ఎస్‌కే.ఖాదర్, డానియల్ ప్రదీప్, బద్ది బాబి, శోభన్, వింజం నాగసాయి, అయినాల రామకృష్ణ, కొలిపాక శివ, తామస్ తదితరులు పాల్గొన్నారు.




## మసీదు కమిటి అధ్యక్షులుగా షఫియుద్దిన్

గార్ల, జులై7 ప్రభాతవార్త:



స్థానిక జమా మసీదు కమిటి అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షఫియుద్దిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం ముస్లింలు స్థానిక మసీదులో ప్రార్థనలు ముగించుకొని అనంతరం సమావేశమై మసీదు అభివృద్ధిపై చర్చించి తదుపరి కమిటి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు కమిటి తెలిపారు. అధ్యక్షులుతో పాటు ఉపాధ్యక్షులుగా మహ్మద్ రహీం, ప్రధానకార్యదర్శిగా షేక్ బుడాన్, సహాయ కార్యదర్శిగా షేక్ మునీర్, కోశాధికారిగా షేక్ మౌలానా, వీరితో పాటు కార్యవర్గసభ్యులుగా మహ్మద్ హైమద్, షేక్ మౌలానా, మహ్మద్ సత్తార్, మహ్మద్ జిలానీ, మహ్మద్ జబ్బార్, షేక్ యాకూబ్‌జానీ, షేక్ మన్సూర్‌అలీ, షేక్ యాకూబ్‌పాష, మహ్మద్ జుల్ఫేకర్ అలీ, మహ్మద్ బాజీ,లను ఎనుకోవడం జరిగింది. మసీదు, ముస్లింల సమస్యలు, అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షులు షఫీయుద్దిన్ అన్నారు. నామీద నమ్మకం ఉంచి కమిటి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికచేసిన మతపెద్దలకు, సహకరించినందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



గార్ల, జులై7 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అమరవీరుల సెంటర్‌లో ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని ఉపకులాలకు సంబందించి అన్నివర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలని మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ ఆవిర్భవించిందన్నారు. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, పుట్టల వెంకటేశ్వర్లు, గణిపాకస్వామి, వి.లక్ష్మణ్, నరేష్, నిఖిల్, రామకృష్ణ, పి.వెంకన్న తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజనపథకాన్ని అమలు చేయాలి

గార్ల, జులై7 ప్రభాతవార్త:




రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని పిడిఎస్‌యు మండల ప్రధానకార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్దివంచ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, సుదూరప్రాంతాల నుండి జూనియర్ కళాశాలలకు వస్తు సమయానికి భోజనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయక ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంటులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొనిఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యారంగం అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు సాయి, పృధ్వీరాజ్, విశాల్, పవన్, తదితరులున్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

కోదాడ టౌన్, జులై 7 ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోస ం నవభారత నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని సేవలాల్ సేన జిల్లా నాయకులు శివనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిల్లలు ఉంటున్న రెండు అంతస్తుల తరగతి గదికి ఇప్పటి వరకు విద్యుత్ కనెక్షన్ లేదని, టేకులపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నుండి విద్యుత్ సబ్ స్టేషన్ పది మీటర్ల దూరంలో కలదని, అయిన కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వని అధికారులని, పాఠశాలలో ఆదివాసీ గిరిజన పిల్లలు ఉంటున్నారని, బాత్రూం డోర్లు కూడా లేని పరిస్థితి ఉందని విటితోపాటు అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు విద్యుత్ కనెక్షన్ వారం రోజుల్లో ఇవ్వని యెడల సేవలాల్ సేన ఆధ్వర్యంలో విరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగేంద్ర, రాందాస్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి



గార్ల, జులై7 ప్రభాతవార్త:

పారిశుద్ధ్య పనులు చేస్తు అరకొరజీతాలతో కుటుంబాలను నెట్టుకరాలేక అనేక అవస్థలు అనుభవిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించి ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు జేఏసి రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల పారిశుద్ధ్యం కోసం నిరంతరం కార్మికులు ఎంతో శ్రమిస్తున్నా జీతాలు పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పనిభారాన్ని తగ్గించి కనీసవేతనాన్ని అమలు చేయాలని, అర్హులైన వారిని పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. న్యూడెమక్రసి మండల కార్యదర్శి సక్రు, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, శ్రీను, లోకేష్,లు దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. భద్రు, రమేష్, కిషన్, కార్మికులు భావ్‌సింగ్, శ్రీను, తదితరులు దీక్షకార్యక్రమంలో ఉన్నారు.

## అర్హులైన పోడు సాగుదారులందరికి పట్టాలివ్వాలి

గార్ల, జులై7 ప్రభాతవార్త:

పోడుపట్టాలు పంపిణీలో అవకతవకలు జరిగినవని ఆరోపిస్తు విచారణ చేపట్టి అర్హులైన పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని పోడు సాగుదారులు డిమాండ్ చేశారు. శేరిపురం పంచాయితీలో అనర్హులకు పట్టాలు అందించి అర్హులైన వారిని విస్మరించారని ఆరోపిస్తు పోడుసాగుదారులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సాగుదారులు మాట్లాడుతు బిఆర్ఎస్ నాయకులు, అధికారులు కుమ్మక్కై ముడుపులు సమర్పించుకున్న వారికే పట్టాలు పంపిణి చేశారని ఆరోపించారు. ఎన్నో యేండ్లతరబడి పోడుసాగుచేసుకుంటున్న వారికి ఇవ్వకుండా అధికార పార్టి అనుచరులకు, ముడుపులు చెల్లించిన వారితో పాటు 20, 18గుంటలు ఉన్న వారికి 4, 5ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చారని ఆరోపిస్తు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల జారిలో జరిగిన అవకతవకలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన వారికి పట్టాలు అందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సిపిఎం, న్యూడెమక్రసి, సిపిఐ పార్టిల మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, సక్రు, జంపాల వెంకన్న, లోకేష్, తదితరులు మద్దతు పలికి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు బిచ్చు, శేరిపురం, దుబ్బతండా పోడుసాగుదారులు రాజయ్య, రాజారత్నం, నరసింహారావు, ఎర్రయ్య, చంద్రకళ, సునిత, వెంకటమ్మ, వీరమ్మ, రాంబాయి, తదితరులున్నారు.

## తప్పుడు కేసు పెట్టి వేధించారు

టేకులపల్లి, ప్రభాతవార్త:



2015లో బీసీ కార్పోరేషన్ నుండి చేతి వృతి దారులకు రుణాలను మంజూరు చేశారని, ఇట్టి రుణాల్లో 2017లో టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసి నాపై తప్పుడు కేసును పెట్టి వేధించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు తౌడోజు భీక్షమయ్య శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015 బీసీ కార్పోరేషన్ నుంచి మంజూరైన రుణాలకు నాకు ఎటువంటి సంబంధం లేదని, రుణాలలో అవకతవకలు జరిగినట్లు బీసీ కార్పోరేషన్ నుంచి పోతులూరి సోసైటి ద్వారా మంజూరైన రుణాలలో సభ్యులుగా ఉన్న కాగితాల నాగభూషణం, గద్దోజు రమేష్, కైరోజు వెంకటరమణాచారి, ఆకారపు వెంకటాచారిలు కలసి బీసీ కార్పోరేషన్ రుణాల్లో అవకతవకలు జరిగినట్లు నాపై బయ్యారం జలేంద్రాచారిలపై టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదు చేశారని, ఈ రుణాలకు నాకు ఎటువంటి సంబంధం లేదని, తప్పుడు కేసు పెట్టి ఏడు సంవత్సరాలు కోర్టు వాయిదాలకు తిప్పి నన్ను ఆర్థికంగా, మానసికంగా చాలా నష్టపరిచారు. విశ్వబ్రహ్మణ సంఘంలో నా ఎదుగుదల చూసి ఓర్వలేక ఉద్దేశ పూర్వకంగా అన్యాయంగా కేసు నమోదు చేయించారన్నారు. ఈ కేసును జూన్ 27వ తారీఖున ఇల్లందు న్యాయస్థానంలో నన్ను నిర్దోషిగా గుర్తించి కేసు కొట్టివేయడం జరిగిందన్నారు. బీసీ కార్పోరేషన్ రుణాలకు నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఇలాంటి తప్పుడు కేసులు కుల సంఘంలో పునరావృతం కాకూడదని కోరారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:


రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసునతన్న 60వేల మంది కార్మికుల వేతనాలు, హక్కులు, సౌకర్యాలు, 8గంటల పని, పర్మినెంట్ చేయాలని గత రెండు రోజులూగా జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు ఐఎఫ్‌టియు నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య మాట్లాడుతూ టేకులపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులను బానిసలకన్నా హీనంగా చూస్తున్నారని, వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. మల్టీ వర్కర్స్ విధానం ద్వారా కార్మికుల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీయడమే కాకుండా అత్యంత నరవమానానికి గురి చేసే విధంగా ఉన్నందున్న వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఆర్సీ ప్రకారం 15వేల 500 నుండి 19వేల 500వరకు వేతనాలు చెల్లించాలని, యూనిఫాం, సభ్యులకు చెప్పులు, టార్చిలైటు, నూనెలు, 8గంటల పనిదినం ఆదివారం సెలవుదినం, పీఎఫ్, ఈఎస్ఐ, నష్టపరిహారం లాంటి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి నోముల భానుచందర్,సీఐటియు టేకులపల్లి మండల కన్వీనర్ శకుంతల,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడుదుల వీరన్నలు, జేఏసీ నాయకులు మూడ్ బిచ్చు, సతీష్, నాగేశ్వరావు, నెహ్రూ, బిక్షపతి, నదీమ్, వెంకటమ్మ, లాలు, సైదులు, నరసయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.



# వేలం వేసిన ఆలయభూముల సర్వే నంబర్లు ఇవే

*దమ్మపేటరూరల్,జులై 7 ప్రభాతవార్త :*

అక్రమార్కుల చేతిలో బంధీ అయిన 14 వ శతాబ్ధపు సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ భూముల వేలంపాటలో ప్రకటించిన భూముల సర్వేనంబర్లు ఏమై ఉంటాయోనని స్థానికులలో ఆసక్తి రోజురోజుకు పెరుగుతుంది. మరికొంతమంది అక్రమార్కులు ఇప్పటికే పలు పుణ్యక్షేత్రాలలో ముడుపులు కడుతూ, స్వామీ మా భూములు కాపాడు స్వామీ.... నీకు బంగారు ఆభరణాల తొడుగులు చేపిస్తామయ్యా....,కానుకల కాసులు కురిపిస్తామయ్యా... అంటూ వివిద పట్టణాలలో ఉన్న పేరుగాంచిన దైవక్షేత్రాలలకు వెళ్ళి పొర్లు దండాలు పెడుతున్నట్లు సమాచారం. మరికొంతమందికైతే ఏఏ నంబర్లను సర్వేలలో చూపుతారో, అవి ఎంతవరకు నిజనిర్ధారణ అవుతాయోనని భయంతో గుండెలను బలహీనం కాకుండా బలపరుచుకుంటున్నారు. ఇదంతా ఇలా ఉంటే మరికొంతమంది మాత్రం ఈసారి ఆలయభూములను ఎలాగనైనా అక్రమార్కుల చెరనుండి విముక్తి చేయాల్సిందే అంటూ కాసుకుకూర్చున్నట్లు సమాచారం. ఏ పాపం ఎరుగని వారికి మాత్రం అసలు ఏమి జరిగినా అంతా మంచికే కధా అన్నట్లు మండలంలో పరిస్థితి నెలకొని ఉంది. వాస్తవానికి భూములు ఎక్కడ ఉన్నాయో తెలిసిన తర్వాతనే దేవస్థాన శాఖ వారు అట్టిభూములకు కౌలు వేలం



వేయాల్సి ఉంది. అంతా సక్రమంగా ఉంటే అనుకునేదేముందిలే అన్నట్లు , అసలు వేలంపాట యొక్క వ్యూహరచన ఏమిటనేది ఈ పాటికే అందరికీ అర్ధం కాకపోతే చేసేదేమీ లేదు. అదేమిటంటే సమస్యల్లో ఉన్న దేవాలయ భూములను వెలికి తీసే క్రమంలో సంవత్సరాల తరబడి కాలయాపన జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. సంబందిత శాఖాధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న సంగతిని ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారు. అందుకే మాష్టర్ ప్లాన్ వేసి ముందుగా దేవాదాయ శాఖ వారిచేత వేలంపాటకు శ్రీకారం చుట్టారు. దానిలో ముందుగానే ఆలయ దేవాధాయ అధికారి సూర్యప్రకాశరావు నిబంధనలు పాటదారులకు తెలిపారు. అప్పటికీ కొందరికి ప్రణాళిక అర్ధం కాక విచిత్ర ప్రశ్నలతో కాలయాపన చేశారు. ప్రకటించిన ఆలయభూముల సర్వేనంబర్లను నోటీసు బోర్డులపై ఉంచారు. అట్టి సర్వేనంబర్లను చూసి వేలంపాటకు అక్కడికి వచ్చిన కొందరు పలాయనం చిత్తగించారు. ఎప్పటికైనా సర్వేనంబర్లను తెలపవలసిన భాద్యత ఆలయకమిటీ చైర్మన్ కు, దేవాదాయ శాఖ వారికి ఉంది కాబట్టి అట్టి సర్వేనంబర్లను ప్రచురించినట్లైతే ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉందనే ఉద్దేశ్యంతో నోటీసులో తెలిపిన సర్వేనంబర్లను పాఠకుల కోసం మీ ముందుంచుతున్నాము. అట్టి సర్వే నంబర్లు 47అ, 47ఆ, 48అ, 48ఆ, 48ఇ, 49అ, 49ఆ, 49 ఇ, 49ఈ, 51, 52అ, 52ఆ, 52ఇ, 53అ, 53ఆ, 54 అ, 54ఆ, 54ఇ, 55అ, 55ఆ, 56అ, 56ఆ, 57అ, 5 7ఆ, 58అ, 58ఆ లలో పొందుపరచబడిన మొత్తం 11 ఎకరాల 8కుంటల భూములను ఆలయకమిటీ ఆధ్వర్యంలో వెలికితీయనున్నట్లు సమాచారం. ఇట్టి పంబర్లతో యున్న వ్యవసాయ సాగుభూములను దేవాదాయ శాఖ వారి ప్రత్యేక సర్వేయర్ తో డిజిటల్ సర్వే చేయించి దేవాదాయ శాఖ ద్వారా ఆలయానికి భూములను తిరిగి అప్పగించాలనే దృఢసంకల్పంతో ఎండోమెంట్ అధికారులు పావులు కదుపుతూ పూర్తి సన్నాహాలు ఇప్పటికే చేశారని రైతులనుండి సమాచారం. అదీకూడా వచ్చే సోమవారం 10 వతేదీన ముహూర్తం ఖరారుచేశారని కొందరు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా ఆలయభూములు ఆలయానికే చెందాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.




## కొత్తూరులో ఇంటింటి ప్రచారంలో వగ్గెల పూజ



*అశ్వారావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త:*

ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుమ్మడవల్లి పంచాయతీ కొత్తూరులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆమె గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బూసి పాండురంగ, బండారు మహేష్, లక్ష్మి, రాంబాబు, దుర్గయ్య, సత్యనారాయణ, శివ, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా



*అశ్వారావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త:*

రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి డిటికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్మికులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో చేపట్టిన సమ్మె 2వ రోజు చేరుకోగా నాల్గొవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు, టిడిపి నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికులను గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రమాదశాత్తు కార్మికుడు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని, కేంద్రం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సిఐ



*అశ్వారావుపేట అర్బన్, జూలై 7 ప్రభాతవార్త:*

స్థానిక సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేశారు. స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని రత్నం పెట్రోల్ బంక్ సమీపంలో ద్విచక్రవాహనాలను, కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన కాగితాలు, నిబంధనల మేరకు బ్లాక్ ఫిల్మ్ ఉన్నది లేదని, ద్విచక్రవాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేశారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించని వాహన దారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మహిళల ప్రత్యేక పూజలు



*దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:*

ఆషాడ మాస పర్వదినాలను పురస్కరించుకొని మండల కేంద్రం దమ్మపేటలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళలు అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో గల వాసవి అమ్మవారికి మహిళలు సాంప్రదాయ బద్ధంగా వడిబియ్యం, సారె సమర్పించి దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు చేశారు. వాసవి అమ్మవారిని ఆడపడుచుగా భావించి ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పూలు, గాజులు, చీర, స్వీటు, తాంబూళం తదితర వస్తువులను అమ్మవారికి సమర్పించినట్లు తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## నేడు వైఎస్ఆర్ జయంతి

*దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:*

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుక నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. శనివారం ఉదయం 10గంటలకు మెయిన్‌రోడ్‌లోని కాపుల బజార్ దగ్గర గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద జరుగు జయంతి కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## పలు రకాల పండ్లతో వాసవి అమ్మవారికి అలంకరణ

*అశ్వారావుపేట రూరల్, జూలై 7 ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారికి పలు రకాల పండ్లతో అమ్మవారిని శుక్రవారం అలంకరించడం జరిగింది. ఆలయ కమిటీ, పురోహితులు, కిట్టి పార్టీ మహిళలు దాదాపు 16 రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా మహిళలు లలిత సహస్ర పారాయణం చదివారు. పలు రకాల పండ్లతో అలంకరించిన అమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకున్నారు.

## ప్రారంభమైన రాపిడ్ ఫీవర్ సర్వే



*అశ్వారావుపేట అర్బన్, జూలై 7 ప్రభాతవార్త:*

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో రాపిడ్ ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయకపురం, గుమ్మడవల్లి పిహెచ్‌సి వైద్యాదికారులు డాక్టర్ రాందాస్, డాక్టర్ మధులిక పర్యవేక్షణలో క్షేత్రస్థాయి సిబ్బందితో ఈనెల 17వ తేదీ వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా దబ్బతోగు, దబ్బతోగు కాలనీ, కామయ్యనగర్, వినాయకపురం కాలనీ, దిబ్బగూడెం గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించారు. ఈ క్రమంలో గృహ సముదాయాల్లో నీటి నిల్వలు లేకుండా, దోమలు తయారు కాకుండా చూస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని పేర్కొన్నారు. జ్వర పీడితులను గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరావు, హెచ్ఎస్ శ్రీను, ఎంటిఎస్ విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె

*దమ్మపేట, జూలై 7 ప్రభాతవార్త:*



పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 2వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద జెఏసి నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, పిట్టల అర్జున్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి వీడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ జెఏసి నాయకత్వంలో పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు రూ.24వేల వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విదానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 60ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకృష్ణ, సంకుపాక ధర్మ, పెంకి ప్రభాకర్, గొర్రెపాటి బసవయ్య, బాబు, మహేష్, జయలక్ష్మి, నరసమ్మ, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని మట్టి దందా-కూతవేటు దూరంలో మట్టి త్రవ్వకాలు

## -జెసిబి పట్టివేత..పోలీస్ స్టేషన్‌కు తరలింపు

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 7

గత 15 రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా మట్టితోలకాలు కొనసాగుతున్న క్రమంలో సంఘటనా స్థలానికి విలేకరులు చేరుకున్న క్రమంలో 15 ట్రాక్టర్లు ఆ ప్రదేశం నుండి వెళ్లిపోగా రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు పెట్రోల బంకు వద్ద జెసిబిని పట్టుకుని కారేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండలం గిద్దెవారిగూడెం సమీపంలోగల మంగమ్మ కుంట వద్ద మట్టి తోలకాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి.



వాస్తవానికి కామేపల్లి, కారేపల్లి మండలాల సరిహద్దు ప్రాంతంలో కుంట ఉంది. అయితే మట్టితోలకాలు మాత్రం కారేపల్లి మండల పరిదిలోని అలుగు ప్రాంతంలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. తమ కళ్లెదుటే అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా తెలియకుండా తవ్వకాలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న విలేకరులు కుంటవద్దకు చేరుకున్న క్రమంలో ట్రాక్టర్ల డ్రైవర్లు ఉడాయించారు. సమాచారం అందుకున్న



రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు సంబందిత జెసిబిని పెట్రోల్ బంక్ వద్ద పట్టుకుని కారేపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇరిగేషన్ శాఖ సిబ్బందికానీ, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న క్రమంలో మట్టి దందా దారులు విపరీతంగా మట్టితోలకాలు కొనసాగిస్తున్నారు. అధికారులు సరైన చర్యలు తీసుకోకపోతే గుట్టలు, చెరువులు, కుంటలు కూడా అక్రమదారుల చేతులకు చిక్కాల్సిందే.

# కూనంనేనిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే

వైరా,జులై07,ప్రభాతవార్త:

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమే అని వైరా మండల కార్యదర్శియామాల గోపాలరావు అన్నారు. శుక్రవారం కూనంనేని సాంబశివరావు అరెస్టును నిరసిస్తూ గోపాలరావు మాట్లాడుతూ నరేంద్రమోడీ నేడు రాష్ట్రానికి వస్తున్న నేపద్యంలో నరేంద్రమోడీ గో బ్యాక్ అంటూ నిరసన తెలుపుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తూ రావాల్సిన నిధులు, నియామకాలను ఇవ్వకుండా ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ఎందుకు వస్తున్నారని, శాంతియుతంగా నిరసన తెలపడం జరిగిందన్నారు. నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రంలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఈ ప్రాంతానికి రాకుండా అడ్డుకట్ట వేసి ప్రజల మధ్య చిచ్చులు పెట్టేవిధంగా చూస్తున్న నరేంద్రమోడీ పర్యటనను ప్రతి తెలంగాణ బిడ్డ ఖండించాలని అన్నారు. అదేవిధంగా అరెస్ట్ చేసిన కూనంనేని సాంబశివరావును విడుదల చేయాలని, ప్రతిఒక్కరూ నరేంద్రమోడీ పర్యటనను వ్యతిరేకించి నిరసన తెలపాలని యామాల గోపాలరావు అన్నారు.

## బీపీఎం నాగయ్య సేవలు అభినందనీయం



కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:

కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తపాలా సేవలందిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐజీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రామారావు, బండి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కామేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కేశగాని నాగయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ప్రసంగించారు. తపాలా ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవా కార్యక్రమాలు ముందంజలో ఉన్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం, పెన్షన్ సౌకర్యం కల్పించకపోవడం విచారకరమని అన్నారు. కారేపల్లి సబ్ ఫోస్ట్ ఆఫీస్ పరిధిలోని కామేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా నాగయ్య గత 34ఏళ్ళు విశిష్ట సేవలందించారని కేంద్ర ప్రభుత్వం చేపట్టి అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్ళి అమలు పరచడంలో చిత్తశుద్దిగా పనిచేస్తూ ప్రజల నుండి అధికారుల నుండి మనన్నలు పొందారని, తక్కువ వేతనంతో ఎక్కువ పనులు చేస్తూ ప్రజలలో మమేకమై గుర్తింపు పొందారని ఉద్యోగ బాధ్యతతో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని నాగయ్యను పలువురు అభినందించారు. ఐపీవోఏ గోపీనాథ్, ఎంవోఎస్సీ రావులు పన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ఝాన్సీ రాంరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మౌలాలి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కొంగర మహేంద్రకుమార్, యాదగిరి వెంకటరత్నం, డాక్టర్ ప్రసాద్, బుట్టి ప్రభాకర్, ఎన్. లక్ష్మీ, మిత్రులు శాలువా కప్పి సన్మానించి సేవలను కొనియాడారు.

## నేడు డాక్టర్ వైఎస్ జయంతి

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:

ముచ్చర్ల క్రాసురోడ్డులో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శనివారం ఉదయం 9:30గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహరెడ్డి శుక్రవారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 5వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



వైరా,జులై07,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మున్సిపాల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో పలు ప్రాంతాల్లో తిరిగిన కౌన్సిలర్ సునీత ప్రసాద్ ఇంటి పరిశుభ్రతలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి వస్తువులలో, డబ్బాలలో, గుంటలలో, పాత టైర్‌లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతిఒక్కరూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగస్వాములై ఇంటి పరిసరాలతో పాటు వార్డును కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి లాల్‌మియా, ఆర్పి నాగమణి, అంగన్‌వాడీ టీచర్, శ్రీదేవి, రేణుక, ప్రభాకర్, పలువురు మున్సిపాలిటీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్ పీడర్, సాతానిగూడెం ఫీడర్, బీఎన్ బంజర ఫీడర్ మద్దులపల్లి ఫీడర్‌లకు ముచ్చెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు శనివారం కరెంటు సరఫరాను నిలపుదల చేయనున్నటు కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు 33కెవి ఎస్ఎస్ ముచ్చెర్ల లైన్ రేపే రింగ్ వర్క్, రిపేర్ కార్యక్రమం ఉన్నందున ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు, ప్రజలు, రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.





## పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 7

సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటేలే శరణ్యమని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కె నరేంద్రలు అన్నారు. సింగరేణి మండల వ్యాప్తంగా పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె ఎంపిడివో కార్యాలయం శుక్రవారం రెండోరోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన నేతలు వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. జిపి కార్మికులకు పిఆర్‌సి 11లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ. 19వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. మల్టీపర్పస్ విదానాన్ని రద్దుచేయడంతోపాటు కారోబారో బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో తలారి దేవప్రకాష్, ఎస్‌కె బందెల్లి, ఎస్ నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్, అజ్మీర హేమచంద్, వజ్జా బాస్కర్, శ్రీనివాస్, యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

## రహదారి పక్కన చెట్ల తొలగింపు



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 7

సింగరేణి మండలం బల్లూనగర్ తండా సీతారాంపురం రహదారి మార్గంలో జెసిబి ద్వారా కాలువ కోసం చెట్లను తొలగించారు. ఈ రహదారి మార్గం పక్కన రైతులకు సంబందించి మెట్టపైర్లు ఉన్నాయి. అయితే రహదారి పక్కన గల వేపచెట్లు ఇతర చెట్లను తన భూమిలో ఉన్నాయంటూ సంబందిత రైతు తొలగించారు. రహదారి మార్గంలో వెళ్తున్న క్రమంలో రైతులు వివరణ అడగ్గా గుట్టలపై నుండి వచ్చే వరదతో తన చేను ఆగం అవుతుందని అందుకే చెట్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. వాస్తవానికి 10 గ్రామాలకు అందుబాటులో ఉండే విదంగా పది సంవత్సరాల క్రితం జాతీయ ఉపాది హామీ పథకం కింద 30 అడుగుల మెటల్ రోడ్డును ఏర్పాటుచేసారు. హరితహారం పేరుతో చెట్లను సంరక్షించాలన్న ప్రభుత్వ నినాదానికి రహదారి పక్కన చెట్లను తొలగించటం గొడ్డలిపెట్టు. రహదారుల పక్కన అడ్డగోలుగా చెట్లను తొలగించేవారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా చందు

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 7



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సింగరేణి మండలానికి చెందిన భూక్యా చందూ నాయక్ నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బోను శ్రీనివాస్ చందూని నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేసారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మార్లు జైలుకు వెళి వచ్చిన చందూపూ అనేక కేసులు నమోదు అయా్యయి. తెలంగాణ ఉద్యమకారులను ఐక్యపరుస్తూ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు సాధన కోసం కృషి చేస్తానని చందూ తెలిపారు.

# కిష్టారం ఓసీని తనిఖీ చేసిన సింగరేణి జీఎం





*సత్తుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:*
సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిని కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు శుక్రవారం తనిఖీ చేశారు. జనరల్ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మొదటి సారిగా కిష్టారం ఓసీకి వచ్చిన ఆయనను ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఓపెన్ కాస్టులో ఉత్పత్తయ్యే బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత మరియు బొగ్గు రవాణాపై సమీక్షించారు. ముఖ్యంగా ప్రతి రోజు ఓసీ నుండి 8 వేల టన్నుల బొగ్గు తగ్గకుండా నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు సరఫరా చేయాలని ప్రాజెక్టు అధికారి నర్సింహారావును కోరారు. అలాగే వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం లేకుండా పంపుల సామర్థ్యం పెంచుకోవాలని, మరియు హాల్ దొడ్డి మీద సరిపడినంత డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం షాలెం రాజు సూచించారు. అలాగే వ్యూ పాయింట్ నుండి మైన్ తనిఖీ చేసి రక్షణ పరంగా బొగ్గు నాణ్యత గురించి పలు సలహాలు, సూచనలు అధికారులకు చేశారు. సీహెచ్‌పీ కోల్ హ్యాండ్‌ప్లాంట్ (సీహెచ్‌పి) తనిఖీ చేసి బెల్టుకు సంబంధించిన రక్షణ పరికాలపై తగిన సూచనలు చేసి బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, మేనేజర్ వి. బాబు, వెల్ఫేర్ అ ధికారి విజయ్ సంధీప్, సర్వే అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు గోపి, విక్రమ్ బాబు, మాధవరావు, జగదీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డిపోగా సత్తుపల్లి

## 2.5 లక్షల క్యాష్ అవార్డుతో డిఎంను సన్మానించిన ఎండి





*సత్తుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:*
సత్తుపల్లి ఆర్టీసీ డిపో నష్టాల బాటలో నడుస్తుండగా, ఎంతో పట్టుదల, కృషితో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి లాభాల బాటలోకి తీసుకొచ్చి రాష్ట్రంలోనే రెండవ ఉత్తమ డిపోగా సత్తుపల్లి డిపో ఎంపికైంది. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సత్తుపల్లి డిపో రూ. 18 కోట్లు నష్టంలో ఉండగా, 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను నష్టాలు పోను రూ. 70 లక్షలు లాభం అర్జించి సత్తుపల్లి అత్యుత్తమ డిపోగా ఎంపికైనందుకు రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి. సజ్జనార్ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మికి రూ. 2.50 లక్షల నగదుతో పాటు మెమొంటోను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రగతి రథ చక్రం వార్షిక అవార్డులో బిక్లాస్ కేటగిరి బస్టాండ్‌లలో అత్యుత్తమ బస్టాండ్‌గా సత్తుపల్లి ఎంపికైందని వారు తెలిపారు. అదే విధంగా అత్యధిక ఈపీకే సాధించిన కండక్టర్ జి. లింగమూర్తిని, అలాగే దసరాకు ముందు, దసరా తరువాత అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ బి. కిషోర్, కండక్టర్ మురళీని కూడా మెమెంటోలు అందజేసి ఎండి. సజ్జనార్ సత్కరించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో అత్యుత్తమ డిపోగా సత్తుపల్లి, బెస్ట్ బస్టాండ్‌గా సత్తుపల్లి ఎంపికైన సందర్భంగా స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అత్యుత్తమ డిపోగా ఎంపిక కావడానికి సమిష్టిగా కృషి చేసిన డిపో డ్రైవర్ , కండక్టర్ల సోదరులతో పాటు అధికారులకు అద్దె బస్సు యజమానులకు, డ్రైవర్లకు ఈ సందర్భంగా డిఎం రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు సత్తుపల్లి డిపోను లాభాల బాటలో నడిపించే విధంగా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## కూనంనేని అక్రమ అరెస్ట్‌ను ఖండించండి

*తల్లాడ, జులై 07, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకుండా తెలంగాణ రాష్ట్రానికి రావద్దంటూ శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అక్రమంగా అరెస్టు చేయటం అమానుషమని సిపిఐ జిల్లా యువ నేత మద్దోజు శ్రావణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి పదే పదే వచ్చి తెలంగాణలో విషం చిమ్ముతూ మనుషుల మధ్య చిచ్చు పెడుతున్న మోడి గో బ్యాక్ అంటూ నిర్వహించిన కార్యక్రమాన్ని అడ్డుకుని అక్రమ అరెస్టు చేయటం దుర్గార్గమైన చర్య అని, కామ్రేడ్ సాంబశివరావుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఔదార్యం చాటుకున్న తపాలా శాఖ అధికారి

*తల్లాడ, జులై 07, ప్రభాతవార్త*



స్థానిక తపాలా శాఖ అధికారి సీహెచ్. శైలజా, ఎస్‌విబి. కుమార్ దంపతులు శుక్రవారం తమ కుమారుడు విశాల్ పుట్టిన రోజు సందర్భంగా అడవిబిడ్డలకు 10 లీటర్ల వంట నూనెను అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఎస్‌జిఓ శ్రీనివాస్‌కు గతంలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, హర్షిత, కెవి. చారి, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొని విశాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, దాతలను ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డుకి అడ్డంగా ఉన్న స్థంభాన్ని ప్రక్కకు జరపండి

*తల్లాడ, జులై 07, ప్రభాతవార్త*



ఎన్ఎస్‌పి కాలువ బ్రిడ్జి పక్కన రోడ్డుకి అడ్డంగా ఉన్న స్థంభాన్ని ప్రక్కకు జరపాలని మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతకు స్థానిక రిపోర్టర్ గొడ్ల ప్రశాంత్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రోడ్డుకు మధ్యలో స్థంభం ఉండటం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వినతిలో పేర్కొన్నారు. స్పందించిన సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ మారెళ్ళ మల్లిఖార్జునరావు దంపతులు ఈ విషయాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేసి జరిపేందుకు సహకరిస్తామని హామి ఇచ్చారు.

## కార్మికుల సమ్మెకు జేఏసి మద్ధతు

*తల్లాడ, జులై 07, ప్రభాతవార్త*



కనీస వేతనాల కొరకు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు తెలంగాణ జేఏసి నాయకులు మద్దతు తెలిపారు. శుక్రవారం సమ్మె శిబిరాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, పారసాని వెంకటయ్య, రాజబోయిన సైదులు, గుంటుపల్లి వెంకటయ్య, అనుమోలు కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, డి. శ్రీనివాసరావు, షేక్ లాల్మియా, శీలం కృష్ణారెడ్డి, యాలాద్రి, చాంద్‌పాషా, సంగసాని హరి, వెంకటేశ్వర్లు, దంతాల కృష్ణ, రామకృష్ణ, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.




## చెన్నూరులో ప్రశ్నిస్తే అక్రమ కేసులేనా..?

### మత్స్యకారులపై టీఆర్ఎస్ నాయకుడి బెదిరింపులు..



*కల్లూరు, జులై 07, ప్రభాతవార్త*
మండల పరిధిలోని చెన్నూరు మత్స్యకారుల సొసైటి సభ్యులను టీఆర్ఎస్ నాయకుడు భయభ్రాంతులకు గురిచేసి, సంవత్సరం నాకు రూ. 1,50,000ల చొప్పున గ్రామపంచాయతీకి చెల్లించాలని, లేకుంటే మీ చేపల సొసైటి లేకుండా చేస్తానని, అధ్యక్ష కార్యదర్శులు తన అనుచరులు ఉండాలని, మూడు సంవత్సరాల నుండి రూ. 1,50,000ల చొప్పున మూడు సంవత్సరాలకు గాను రూ. 4,50,000లు తీసుకుని, ప్రశ్నించిన కమిటి సభ్యులపై పోలీస్ కేసులు పెట్టిస్తూ భయభ్రాంతులకు గుర్తిచేస్తున్నారు. మత్స్యశాఖ అధికారులను వివరణ అడగ్గా గ్రామపంచాయితీలకు చెల్లించవల్సిన అవసరం లేదని తెలియజేశారు. టీఆర్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ రోజున సొసైటి సభ్యుల నుండి తీసుకున్న రూ. 4,50,000లు చెల్లించాలని, దీనిపై తగిన విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలని, చెరువు కూడా అక్రమునకు గురవుతుందని, మత్స్యకారుల సొసైటీ సభ్యులు, నాయకులు కెవీఆర్, మాజీ సైనికుడు మాదాల వంశీకృష్ణ, జోలరావు, సంఘుపు రామారావు (టీఆర్ఎస్), వల్లభనేని హరీష్, రామనాథం, కోటయ్య, చింతల శ్రీరామ్ కోరటం జరిగింది.

## ఎమ్మెల్యే సండ్రతో కలిసి మంత్రిని కలిసిన కల్లూరు నాయకులు

*కల్లూరు, జులై 07, ప్రభాతవార్త*
కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు మంత్రి మల్లారెడ్డిని ఆయన చాంబర్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి శుక్రవారం హైద్రాబాద్‌లో కలిశారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, చంద్రుపట్ల సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, పెనుబల్లి జట్పిటిసి చెక్కిలాల లక్ష్మణరావు, చెన్నూరు గ్రామమాజీ సర్పంచ్ శిరసాని జమలయ్య తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, జులై 07, ప్రభాతవార్త*
మండల పరిధిలోని కలకొడిమి గ్రామానికి చెందిన షేక్ సైదులు చిన్న కుమార్తె వివాహ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే శుక్రవారం కల్లూరు డిఎన్‌పి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పాస్టర్ పాతూరి ప్రభుదాస్-జ్యోతిల కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యనుముల రాము, ఆళ్ళకుంట నరసింహారావు, మాజీ ఎంపిపి చల్లారి వెంకటేశ్వరరావు, ఎండి. కమల్‌పాషా, బానోతు బాలాజి నాయక్, రామారావు, వెంకయ్య నాయుడు, ఇమ్మనేని ప్రసాదరావు, మచ్చ వెంకటేశ్వరరావు, మర్సకట్ల బాలశౌరి, ఎండి. యూనిష్, షేక్ రఫి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు రాజకీయ పార్టీల సంఘీభావం

నేలకొండపల్లి, జులై 7 (ప్రభాతవార్త):
గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరింది. ఈ నిరవధిక సమ్మె ఆందోళనకు టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పిసి వీరస్వామి, సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సిపై పుల్లయ్య, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు తమ



మద్దతుతో సంఘీ భావంను తెలిపారు. ఈ ధర్నా, నిరవధిక సమ్మె ఆందోళనలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు లిక్కి రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జార్జి, కార్యదర్శి పొట్టపింజర బాబు, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి మస్తాన్, సభ్యులు సుధాకర్, వీరబాబు, వంగూరి నాగరాజు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్, చిలకల వీరభద్రం, నూకల శ్రీకాంత్, ఉస్మాన్, నూరేపల్లి గురుస్వామి, తోళ్ళ వీరబాబు, ఎస్‌కే.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పువ్వాళ్ళ సంఘీభావం

ముదిగొండ, జులై 7, (ప్రభాతవార్త):
గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులు, కరోబార్, బిల్ కలెక్టర్‌ను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్



చేస్తూ మండల కేంద్రమైన ముదిగొండ ఎంపీడీవో ఆఫీస్ ఎదుట నిరసన దీక్ష గురువారం నుండి చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం దీక్ష చేపసట్టిన కార్మికులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామ పంచాయితీ కార్మికులకు అన్ని గ్రామాలలోని ప్రజలు కూడా వీరికి అండగా ఉండాలని ఆయన కోరారు. కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందరపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు) మట్టా రవీంద్రరెడ్డి, అయినల నర్సింహరావు, రాఘవరెడ్డి, మల్లెల రామారావు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్లేట్‌లు, గ్లాస్‌లు పంపిణీ చేసిన కందాళ విజయమ్మ



నేలకొండపల్లి, జులై 7 (ప్రభాతవార్త):
మూటాపురం, శంకరగిరితండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కొరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్ధినీ, విద్యార్థులకు శుక్రవారం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్‌లు, గ్లాస్‌లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, స్థానిక ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, ఆచార్లగూడెం సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, బచ్చలకూరి శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు బెల్లం పుల్లయ్య, దీప్లానాయక్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి



ఖమ్మం (రూరల్), జులై 7, (ప్రభాతవార్త):
కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎందుట జరిగే ధర్నాను ముట్టడిని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం )కేజీకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ అన్నారు. గీత కాఇర్మకుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కేజీకేఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ముత్తగూడెం, పోలేపల్లి, గోళ్ళపాడు, కాచిరాజుగూడెం, ఎం వెంకటయపాలెం గ్రామాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో సుదర్శన మాట్లాడుతూ.... మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో మంత్రి కేటీఆర్ సొసైటీ సభ్యులందరికీ మోటార్ బైకులు, సెఫ్టీ మోకులు, మెడికల్ బోర్డు నిబంధనలు తొలగిస్తామని మాట ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని అసహనం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గీత కార్మికులు ప్రమాదమైన వృత్తిని చేపట్టిన ఆ వృత్తిలో క్షేమంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా ఈ నెల 10న జరిగే ధర్నాకు గీత కార్మిక సోదరులు అదిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా నాయకులు కొండం కరుణాకర్, వెంకన్న, కాసాని నాగేశ్వరరావు, యల్డి శ్రీరాములు, మండవ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్ష

కామేపల్లి, జులై 7, (ప్రభాతవార్త):
పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య రక్ష అని ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డి, మండల పంచాయితీ విస్తరణాధికారి గొడుగు వెంకట సత్యనారాయణ అన్నారు. కొమ్మినేపల్లి, గోవిందాల పంచాఇయతీలలో నిర్వహించిన ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలను పర్యవేక్షించారు. తొట్లలో ఉన్న నిల్వ ఉన్న నీటిని తొలగించారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్ధాలు తీసుకోవాలని కోరారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించి వ్యాధులను తరిమేసి ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు జి నెహ్రూ, విజయ, ఏపీవోపి శ్రీరాణి, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీటీచర్లు, పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని నియమించకపోతే ఆందోళన చేస్తాం



నేలకొండపల్లి, జులై 7 (ప్రభాతవార్త):
నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌లో తగినంత వైద్య సిబ్బందిని వెంటనే నియమించకపోతే పెద్దఎత్తున ఆందోళన చెస్తామని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. హాస్పిటల్‌లో తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతన్న విషయాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో హాస్పిటల్ సమస్యల పై ఆహస్పిటల్ సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌తో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు చర్చించారు. ప్రజారోగ్యాన్ని పాలకులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



నేలకొండపల్లి, జులై 7 (ప్రభాతవార్త):
అమరజీవి కొంగర సుబ్బయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆరెగూడెం గ్రామం నందు గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుడు స్వర్గీయ కొంగర సుబ్బయ్య రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత కొంగర సుబ్బయ్య స్థూపం వద్ద గల చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, బండి రామ్మూర్తి, మీగడ లింగరాజు, కొంగర ఉపేందర్, శ్రీను, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నేత అంజనీకి ఘనంగా సన్మానం



నేలకొండపల్లి, జులై 7 (ప్రభాతవార్త):
సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టివిక్రమార్కతో పాటు కల్సి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ 1360 కిలోమీటర్లు పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెర్రిపోతుల అంజనీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కేక్‌కట్ చేసి అందరికి పంచారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జెర్రిపోతుల అంజనీ చేసిన పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని పలువురు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, మండల కాంగ్రెస్ నాయకులు తోళ్ళ బుచ్చాలు, రాయపూడి నారాయణరావు, దేవరశెట్టి రాము, పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాలపాడులో వర్ష బీభత్సం

ఖమ్మం (రూరల్), జులై 7, (ప్రభాతవార్త):
మండలంలో పలు చోట్ల బుధవారం రాత్రి కురిసిన వర్షం భీభత్సం సృష్టించింది. అరగంట పాటు కుండపోతగా కురిసిన వర్షానికి పలు చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. గుర్రాలపాడు గ్రామంలో కురిసిన వర్షానికి బలహీనంగా ఉన్న పలు ఇండ్లు, ప్రహరీ గోడలుకూలిపోయాయి. గీతా జీకె కోల్డ్ స్టోరేజ్ ప్రహరీ కూడా నేలకూలడంతో యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపాతం లేక పంటల సాగు కొరకు వాన జాడ కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు రాత్రి కురిసిన వర్షానికి హర్షం వ్యక్తం చేస్తుండగా పలుచోట్ల జరిగిన ఆస్తి నష్టానికి ఆదుకోవాలని ప్రజలు అదికారులను కోరుతున్నారు.

# ఉచిత లైసెన్సు మేళాను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

## -సెప్టెంబర్ 23 వరకు

## ఉచిత దరఖాస్తులు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే ఉద్దేశంతో ఖమ్మం వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను రవాణా వాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు నిర్విరామంగా 2 ప్రక్రియ కొనసాగుతుందని, ఖమ్మం నియోజకవర్గ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి పువ్వాడ కోరారు. లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు నేనే చెల్లిస్తా, ఎవరూ రూ.1 చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్స్‌లు ఉచితంగా అందజేస్తామన్నారు. ముందు లెర్నింగ్ లైసెన్స్, ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం ఆర్టీఏ



కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) పత్రం పొందాలని కోరారు. దీనితో పాటు ఇక్కడే ఎల్ఎల్ఆర్ పొందిన యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, ఎల్ఎల్ఆర్ పొందిన వారికి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, మక్బూల్, మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, తాజుద్దీన్, తోట వీరభద్రం, కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పురోగతిలో ప్రత్యేక కేంద్ర సహాయ పథకం పనులు

## - కలెక్టర్ అనుదీప్

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:**



ప్రత్యేక కేంద్ర సహాయ పథకం ద్వారా రూ.10 కోట్లతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నా యని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి కేంద్ర హోం శాఖా కార్యదర్శి తీవ్ర వాద ప్రభావిత జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో చేపట్టిన పనులపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోట్ల రూపాయలతో చేపట్టిన 22 పనులు రానున్న మూడు నెలల కాలంలో పూర్తి చేస్తామని అన్నా రు. ఇప్పటి వరకు ఐదు పనులు పూర్తి కాగా మిగిలిన 17 పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు. గిరిజన ఇంజనీరింగ్ శాఖ, టీఎస్ఎంఐడీసీ, పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్, వైద్యశాఖల, ఆస్పత్రుల సమన్వయ అధికారి, జిల్లా విద్యాధికారి ద్వారా పనులు చేపట్టినట్లు చెప్పారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పనులు చేపట్టిన ఆయా శాఖల అధికారులు రానున్న మూడు నెలల కాలంలో పనులను పూర్తి చేసి ధృవీకరణ నివేదికలతో పాటు నోట్‌కాం యాప్ ఫోటోలు అందజేయాలని అన్నారు. పనుల నాణ్యతను పరిశీలన చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, ఆస్పత్రుల సమన్వయ అదికారి డాక్టర్ గిరిబాబు, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, సెక్షన్ పర్యవేక్షకులు అనంత రామకృష్ణ, నళిన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి




## రెవిన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్

**ఖమ్మం, జూలై 7, ప్రభాతవార్త ః**
జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్‌లు, రెవిన్యూ అధికారులు, తహాశీల్దార్‌లతో వీడియో సమావేశం నిర్వహించి జీవో 58,59,76,118 కింద భూ క్రమబద్ధీకరణ, దరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్‌పై ప్రిన్సిపల్ కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జీవో 59కింద గతంలో వచ్చిన ధరఖాస్తులలో 10లక్షల కంటే అదికంగా చెల్లించాల్సిన 1459ధరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీవో 59కింద లక్షలోపు చెల్లించాల్సిన 36క89 ధరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ దరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికి ఆలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులుప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీవో 58కింద గతంలో 20వేల 668మంది లబ్దిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని 2రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్‌లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫన తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జీవో 58,59,76కింద ప్రభుత్వం మరో మారు ధరఖాస్తులను స్వీకరించిందని, జీవో 58కింద 1,20,357 జీవో 59కింద 57,661, జీవో 76కింద 11,810ధరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్ధాయిలో విచారణ చేపట్టేందుకు బృందా లను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్ర స్ధాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోయ పాల్గొన్న అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్ మధుసూదన్‌లు మాట్లాడుతూ.... జీవో 59కింద డిమాండ్ చెల్లింపునకు నోటీసులు జారీ చేసినట్లు వసూళ్ళకు చర్యలు వేగవంతం చేశామన్నారు. ధరణి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారం చేస్తు న్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, డీఆర్వో ఆర్ శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్ సూర్య నారాయణ, తహాశీల్దార్ శైలజ, శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మధన్‌గోపాల్, వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్‌టైం రికార్డుగా సింగరేణి నికర లాభాలు

## - 2022-23లో లాభాలు రూ.2,222 కోట్లు

## - ప్రకటించిన సింగరేణి సీఎండీ శ్రీధర్

## - గత ఏడాదితో పోలిస్తే 81 శాతం వృద్ధి

**కొత్తగూడెం, జూలై 7 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా 33,065 కోట్ల రూపాయల టర్నోవర్‌తో రూ.2,222 కోట్లు నిరక లాభాలను ఆర్జించి సరికొత్త రికార్డు సృష్టించింది. శుక్రవారం సంస్థ సీఎండీ ఈ వివరాలను ప్రకటించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా అధికోత్పత్తికి కృషి చేసి అత్యధిక టర్నోవర్, లాభాలు సాధించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు, యూనియన్ నాయకులకు తన అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23లో బొగ్గు అమ్మకాలు, విద్యుత్ అమ్మకాల ద్వారా మొత్తం రూ.3074 కోట్ల స్థూల లాభాలను ఆర్జించిందని, కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఇతర ట్యాక్సుల చెల్లింపుల అనంతరం రూ.2222 కోట్ల నికర లాభాలను ఆర్జించిందన్నారు. సింగరేణి చరిత్రలోనే ఇది ఒక ఆల్‌టైం రికార్డు, అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2021-22లో సింగరేణి సాధించిన నిరక లాభాలు రూ.1227తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం సాధించిన లాభాలు 81 శాతం అధికం. అలాగే టర్నోవర్ కూడా 2021-22 సంవత్సరంలో సాధించిన రూ.26585 కోట్లపై గత ఆర్థిక సంవత్సరం 2022-23లో సాధించిన రూ.33,065 టర్నోవర్ 24 శాతం అధికం.

**- గత తొమ్మిదేళ్లలో లాభాల్లో 430 శాతం వృద్ధి... అమ్మకాల్లో 175 శాతం వృద్ధి...**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 2013-14 సంవత్సరంతో పోల్చితే సింగరేణి సంస్థ లాభాల్లో అబ్బుర పరిచే విధంగా 430 శాతం వృద్ధిని సాధించడం విశేషం. 2013-14లో సింగరేణి రూ.419 కోట్ల నికర లాభాలు సాధించగా, గత ఆర్థిక సంవత్సరం రూ.2,222 కోట్ల సాధించి అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఇదే కాలంలో దేశంలోని వివిధ మహారత్న కంపెనీలు సాధించిన లాభాల వృద్ధి కన్నా కూడా సింగరేణి సాధించిన వృద్ధి చాలా ఎక్కువగా ఉంది. సింగరేణి సంస్థ 430 శాతం వృద్ధితో మొదటి స్థానంలో ఉండగా 241 శాతం వృద్ధితో పవర్ గ్రిడ్ కార్పోరేషన్ రెండవ స్థానంలో 114 శాతం వృద్ధితో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ మూడో స్థానంలో 86 శాతం వృద్ధితో కోలిండియా నాల్గవ స్థానంలో ఉంది.

# మేకల మల్లిబాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

## అఖిల భారత యాదవ మహాసభ ఇల్లందు మండల కమిటీ



**ఇల్లందు, ప్రభాతవార్త**
ఇటీవల పండితాపురంలో జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గొడవలో మేకల మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసును తక్షణమే ఎత్తివేయాలని అఖిల భారత యాదవ మహాసభ ఇల్లందు మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఘటనా స్థలంలో లేకున్నా మల్లిబాబుపైపై మర్డర్ కేసు పెట్టి అందులో ముద్దాయిగా చేర్చడం సరైంది కాదన్నారు. అధికార పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కేసులో మల్లిబాబు కుటుంబ సభ్యులను సైతం తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని, ఈ కేసులో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలపై అక్రమ కేసులు పెట్టడం అధికార పార్టీకి తగదన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ ఇల్లందు మండల అధ్యక్షులు పుట్ట ఉపేందర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు మేకల నగేష్ యాదవ్, పుట్ట కొమురయ్య యాదవ్, బుర్ర వీరస్వామి యాదవ్, యూత్ నాయకులు ఈర్ల శ్రీకాంత్ యాదవ్, ముడిగ శ్రీను యాదవ్, కార్తీక్ యాదవ్, సంఘ శ్రీకాంత్ యాదవ్ రమేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.